ప్రజాశక్తి

గురువారం 2 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న రమాదేవి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో
వైద్యసేవలు మెరుగుపరచాలి..

- అర్బన్ హెల్త్ సెంటర్లలో రెగ్యులర్ వైద్యులను నియమించాలి..
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు మెరుగుపరచాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు డి.రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఎం నగర కమిటీతో కలసి ఒంగోలు నగరంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలు, వసతులు గురించి అక్కడ పని చేస్తున్న వైద్యసిబ్బంది ఇద్దరు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, హెచ్‌వితో పాటు రోగులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి ▶ 2లో

రాస్తారోకో చేస్తున్న మత్స్యకారులు

ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ సమస్యపై
మత్స్యకారుల మహా ధర్నా

- సమస్య పరిష్కారం అయ్యే వరకు తగ్గేదేలేదంటున్న మత్స్యకారులు
- సాయంత్రం వరకు కొనసాగిన ఆందోళన
- సమస్యల పరిష్కారానికి చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల, చీరాల (బాపట్ల జిల్లా)

మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఈపురుపాలెం స్ట్రెయిట్‌కట్ సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వ అధికారులు రియల్‌ఎస్టేట్ వ్యాపారి బుర్ల వెంకట్రావుకు తొత్తులుగా మారి గంగపుత్రులకు తీరని అన్యాయం చేస్తున్నారని మత్స్యకార సంఘాల నాయకులు విమర్శించారు. 10 గ్రామాలకు చెందిన ▶ 2లో

రోడ్డుపైనే భోజనం చేస్తున్న మత్స్యకారులు

డిసెంబర్ నాటికి..
కొత్త జిల్లాలు.?

- కసరత్తు చేస్తున్న మంత్రివర్గ ఉపసంఘం
- కేబినెట్‌కు నివేదిక సమర్పించేందుకు సన్నాహాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కొత్త జిల్లాల ప్రక్రియపై డిసెంబరు నెలాఖరుకు రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఆరంభం నాటికే కొత్త జిల్లాలు రానున్నాయని భావిస్తున్నారు. దీనిపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తోంది. నివేదికలను సిద్ధం చేసి మంత్రివర్గ సమావేశంలో నివేదించనున్నట్లు సమాచారం. కొత్త జిల్లాలపై ఎమ్మెల్యేల నుంచీ మంత్రులపై ఒత్తిళ్లు పెరిగాయి. సిఎం చంద్రబాబుపైనా ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి స్వామి

పారిశుద్ధ్య కార్మికుల **ఆరోగ్యానికి ప్రాధాన్యం: స్వామి** 3లో ▲

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వైఫల్య 'కూటమి'

వైసిపి జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నేతలు 3లో ▲

వరదలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ▶ 4లో

మూతపడ్డ గ్రానైట్ ఫ్యాక్టరీలు ▶ 2లో

వరద తగ్గినా.. అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ ▶ 6లో

వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధే లక్ష్యం: ఉగ్ర 5లో ▲

ప్రభుత్వ ఆసుపత్రుల్లో

వైద్యసేవలు మెరుగుపరచాలి..

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్న ఆసుపత్రిలో రెగ్యులర్ వైద్యులు లేని కారణంగా పూర్తిస్థాయి వైద్యసేవలు అందడం లేదని పలువురు రోగులు ప్రస్తావించారు. పాపాకాలనీలో రెగ్యులర్ ప్రాతిపదికన పనిచేస్తున్న వైద్యుడిని ఇక్కడ వారంలో మంగళవారం, గురువారం, శనివారం మూడు రోజుల పాటు డిప్యూటేషన్‌పై నియమించడం వల్ల ఆ ప్రాంత వాసులు పూర్తిస్థాయిలో వైద్యం పొందలేకపోతున్నట్లు తెలిపారు. రోజూ షుగర్, బీపీ, మలేరియా, టైఫాయిడ్, డెంగీ వ్యాధి పీడితులు ఎక్కువ వచ్చే ఆసుపత్రికి, రెగ్యులర్ వైద్యుడిని నియమించకపోవడం విచారకరమన్నారు. స్థానికంగా 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా వసతులు మెరుగు పరచాలని, రెగ్యులర్ వైద్యుడిని నియమించి వైద్యసేవలు విస్తృత పరచాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా రమాదేవి మీడియాతో మాట్లాడుతూ అత్యవసర సేవగా గుర్తించిన వైద్య రంగాన్ని ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ వైద్యం సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో వైద్యం కోసం ప్రజలు పెద్ద ఎత్తున అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిపిపి పేరుతో రాష్ట్రంలోని 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నట్లు దుయ్యబట్టారు. ఈ ప్రక్రియ వల్ల ఇప్పుడు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవలు సయితం ప్రైవేటీకరణ అయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వసతులు, వైద్య పరికరాలు, వైద్యులు లేక వైద్య సేవలు అందవనే అభిప్రాయంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో అత్యవసర వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నట్లు విశ్లేషించారు. ఆ పరిస్థితులు తొలగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచి ప్రభుత్వంగా ప్రకటించుకునే కూటమి ప్రభుత్వ వైద్యులు తమ నైపుణ్యాన్ని పెంచుకునేందుకు పిజి ప్రవేశాల్లో తమ కోటా కోసం సమ్మె చేయవలసిన పరిస్థితి ఏర్పరిచారని ఆరోపించారు. వారి రిజర్వేషన్‌ను యథాతదంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజా వైద్యానికి ప్రాధాన్యత కల్పించి రెగ్యులర్ ప్రాతిపదికన వైద్యుని నియమించి వైద్యసేవలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్‌లో 60 రకాల వైద్యపరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అయితే డయాబెటిక్ రోగులను దష్టిలో పెట్టుకుని ఇక్కడ హెచ్‌బిఎ1సి పరీక్షలు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి, సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్, తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, సయ్యద్ హుస్సేన్, ఆర్ శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

డిసెంబర్ నెలాఖరుకు కొత్త జిల్లాలు.?

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల అంశంపై నేతలు విన్నవిస్తున్నారు. పైగా ఎన్నికల్లో ఇచ్చిన హామీకి ఏడాది దాటింది. రెండో ఏడాదిలోకి అడుగుపెట్టినా దీనిపై ముందడుగు పడలేదనే చర్చ సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆయా ప్రాంత ప్రజానీకంలోనూ పాలకపక్ష నేతలపై చర్చసాగుతోంది. కొత్త జిల్లాలపై ఏం చేశారన్న దానిపై ఎమ్మెల్యేలూ సమాధానం చెప్పుకోలేకపోతున్నారు. దీంతో జిల్లాలపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో సిఎం చంద్రబాబు ఉన్నారు. పునర్విభజన ప్రక్రియలో భాగంగా మార్కాపురం జిల్లా కొత్తగా ఏర్పాటు కానుంది. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కలవనున్నాయి. దర్శి నియోజకవర్గంలోని ముండ్లమూరు, తాళ్లూరు మండలాలను ప్రకాశంలో ఉంచాలనే డిమాండు కూడా పెరుగుతోంది. అయితే దీనిపై కేబినెట్ ఉప సంఘం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మార్కాపురం జిల్లాలో ఐదు నియోజకవర్గాలు, ప్రకాశం జిల్లాలో ఐదు నియోజకవర్గాలను ఉంచి పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయనున్నారు. దీనిపైనే తర్జనభర్జన సాగుతోంది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలకు ఈ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. మార్కాపురం జిల్లా ఏర్పాటుపైనే ఆ ప్రాంత ప్రజానీకంలో అసంతృప్తి పెరుగుతోంది. కాలయాపన చేస్తు న్నారనే చర్చ కూడా జరుగుతోంది. ఆ ప్రాంత ప్రజాప్రతినిధుల్లోనూ మార్కాపురం జిల్లాపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని పార్టీ పెద్దలను కూడా కోరుతున్నారు. ఎక్కువ కాలం నాన్చితే నష్టం జరుగుతుందని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో మార్కాపురం జిల్లాను ప్రధాన ఎజెండాగా తీసుకున్నారు. దీంతో పాటు వెలిగొండ ప్రాజెక్టుపైనా హామీలు గుప్పించారు. ఈ రెండూ నెరవేర్చకపోవడం పాలకపక్ష నేతలకు ఇబ్బందిగా మారింది. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి చేపట్టిన మెడికల్ కాలేజీని కూడా పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణకు ఇచ్చారు. ఎన్నికల్లో పశ్చిమప్రాంతానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా మెడికల్ కాలేజీని ప్రవేటుకు ఇవ్వడంపై ఆప్రాంత ప్రజానీకం పార్టీల్లో చర్చ సాగుతోంది. డిసెంబరు నెలాఖరకు కొత్త జిల్లాలపై స్పష్టమైన ప్రకటన వచ్చే అవకాశం ఉందని పాలకపక్ష ఎమ్మెల్యేలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మూతపడ్డ గ్రానైట్ ఫ్యాక్టరీలు

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం సీనరేజ్ పెంపు, వసూలు ప్రైవేటు సంస్థకు అప్పగించడాన్ని నిరసిస్తూ గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో మూతవేశారు. బుధవారం చీమకుర్తి, ఆర్‌ఎల్ పురం, బోదవాడ, ఏలూరు రోడ్డు ప్రాంతాలలోని దాదాపు 800 పైగా ఫ్యాక్టరీలను మూతవేసి యాజమాన్యాలు నిరసన వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీనరీ వసూలును ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించిన సంగతి పాఠకులకు తెలిసిందే. మంగళవారం ఫ్యాక్టరీ సంఘాల సంయుక్త సమావేశం అక్టోబర్ 1 నుంచి ఫ్యాక్టరీలు మూత వేసి, ప్రభుత్వానికి మైనింగ్ బిల్లులు చెల్లించకుండా, క్వారీ నుంచి రాయిని కొనుగోలు చేయకుండా ఉండాలని నిర్ణయించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి అన్ని ఫ్యాక్టరీలు మూతవేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యజమానులు మాట్లాడుతూ పెంచిన సీనరేజిని తగ్గించి సీనరేజ్ వసూలు ప్రైవేటు సంస్థకు ఇవ్వకుండా ప్రభుత్వమే వసూలు చేయాలని కోరారు. పెంచిన సీనరేజీని తగ్గించే వరకు ఫ్యాక్టరీలు మూత వేయడం తప్ప గత్యంతరం లేదని పేర్కొన్నారు.

మూతపడ్డ గ్రానైట్ ఫ్యాక్టరీ

ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ సమస్యపై

మత్స్యకారుల మహాధర్నా

(మొదటిపేజీ తరువాయి)

మత్స్యకారులు ఈ సమస్య పరిష్కారం కోసం బాపట్లలో బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఉదయం 11 గంటలకు బాపట్లకు చేరుకున్న మత్స్యకారులు పాత బస్టాండ్ సెంటర్లో బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. జిల్లా కలెక్టర్ వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకుని కూర్చున్న మత్స్యకారులను పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లాలని మత్స్యకారులను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. అయితే అక్కడి నుండి బయలుదేరిన మత్స్యకారులు భారీ ర్యాలీతో చీలు రోడ్డు సెంటరు కొత్త బస్టాండ్ వద్దకు చేరుకొని రాస్తారోకో చేపట్టారు. నాలుగు వైపులా దారులను దిగ్బంధనం చేశారు. మత్స్యకారులు బైఠాయించి ద్విచక్ర వాహనాల రాకపోకలను సైతం పూర్తిస్థాయిలో నిలిపివేశారు.

చీలు రోడ్డు సెంటర్లో బైఠాయించి రాస్తారోకో చేయడంతో రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి. దీంతో అటు గుంటూరు వైపు నుండి రేపల్లె, కర్లపాలెం వైపు నుండి బాపట్లకి రావాల్సిన బస్సులతో పాటు బాపట్ల నుండి గుంటూరు, రేపల్లె మార్గాలకు వెళ్లాల్సిన బస్సులు, లారీలు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. అన్ని దారులూ మూసేసే విధంగా మత్స్యకారులు మహిళలతో కలిసి చీలు రోడ్డు సెంటర్లో బైఠాయించి జిల్లా కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ స్ట్రెయిట్ కట్ సమస్య పరిష్కరించేందుకు ఇక్కడ రావాల్సిందేనని పట్టుబట్టారు. బాపట్ల డిఎస్పీ గోకినేని రామాంజనేయులు మత్స్యకారుల వద్దకు వచ్చి వారిని కలెక్టరేట్ వద్దకు తీసుకెళ్లాలని చేసిన ప్రయత్నాలు తొలుత ఫలించలేదు. మూడు గంటల సమయంలో ఆర్డీవో గ్లోరియా ఆందోళన చేస్తున్న మత్స్యకారుల దగ్గరకు వచ్చారు. ధర్నా చేస్తున్న నాయకులతో మాట్లాడి జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి సమస్యలు పరిష్కరిద్దామని మత్స్యకారుల ముఖ్య నాయకులు కలెక్టర్ వద్దకు రావాలన్నారు. గత మూడు నెలలుగా ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్టు వద్ద జరిగిన ఘటనలపై ఆర్డీవోకు మత్స్యకార ఉద్యమ నాయకులు వివరించారు. ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్య జిల్లా కలెక్టర్ వద్దకు వస్తే తిరిగి పునరావతం అవుతుంది తప్ప మాకు న్యాయం జరగదని ఆర్డీవోకు తేల్చిచెప్పారు. అందువల్ల జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఇక్కడికే వచ్చి సమస్యకు పరిష్కార మార్గం దిశగా హామీ ఇవ్వాలని కోరారు. ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఈ అంశాన్ని కలెక్టర్ దష్టికి తీసుకెళ్తామన్నారు.

స్థలాన్ని ఆక్రమించిన బుర్ల వెంకట్రావుకు డీకే పట్టా ఎట్లా ఇచ్చారని ఆర్టీఐ ద్వారా పలుమార్లు అడిగినప్పటికీ ఇంతవరకు ఎందుకు సమాధానం ఇవ్వలేదని మత్స్యకారుల ఆర్డీవోని ప్రశ్నించారు. దీనిపై రియల్ వ్యాపారి కోర్టుకు వెళితే అధికారులు ఆయనకే అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. కలెక్టర్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ కమిటీలో ఉన్న అధికారులు అందరూ ఇక్కడికి వచ్చి మత్స్యకారులకు హామీ ఇస్తే తప్ప విరమించేది లేదని తేల్చి చెప్పడంతో ఆర్డీవో అక్కడ నుండి వెళ్లిపోయారు.

వారిపై చర్యలేవీ.?

కళ్ళ ముందు సముద్రాన్ని ఆక్రమించుకొని అక్రమ మార్గంలో పట్టా పుట్టించుకున్న బుర్ల వెంకట్రావుపై చర్యలు తీసుకోకుండా వేలాదిమంది మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీస్తున్న ప్రైవేటు వ్యాపారులను ప్రోత్సహిస్తున్నారని మత్స్యకారులు ముక్తకంఠంతో ఆరోపించారు. ఇందుకోసం రియల్టర్ల వద్ద ఎంత మేరకు ముడుపులు పుచ్చుకున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తమ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి తాము ఎదుర్కొంటున్న సమస్యలు ఎందుకు పరిష్కరించలేకపోయారని మహిళా మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపైనే మత్స్యకారులు భోజనాలు చేసి.. తమ సమస్య పరిష్కారమయ్యే వరకు కదిలేది లేదని భీష్మించారు.

కలెక్టర్‌తో చర్చలకు పిలుపు

సాయంత్రం ఐదు గంటల సమయంలో మత్స్యకారులతో జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తామని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు మత్స్యకారులను కోరారు. రాజకీయ పార్టీలకు, ప్రజాసంఘాలకు ధర్నాకు అనుమతి లేనప్పటికీ మత్స్యకారుల ధర్నాకు అనుమతిచ్చామన్నారు. మత్స్యకారులు సహకరించి కలెక్టర్ కార్యాలయానికి రావాలసిందిగా కోరారు. ధర్నా కార్యక్రమంలో ఎరిపల్లి రమణ, సూరిబాబు, దేవుడు, బాబ్జి, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, ప్రజాసంఘాల నాయకులు బాబురావు, కొండయ్య, సుభాషిణి, శరత్, సిపిఐ నాయకులు సింగరకొండ, సిపిఐ ఎంఎల్ నాయకులు మేకల ప్రసాద్, ఏసుబాబు, హైకోర్టు న్యాయవాది సైకం రాజశేఖర్ ,రాంబాబు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు
కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల జిల్లా: మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో మత్స్యకార ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ సి మౌత్ వద్ద మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి సానుకూలంగా సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని మత్స్యకారులు ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. మత్స్యకారుల జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ వద్ద సర్వే చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. లేనిపోని అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ మత్స్యకారులకు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఇన్‌చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారులు పి గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No : 24/2024
IN
OS No : 69/2019
పునాటి లక్ష్మీరాజ్యం వగైరా ....D.H.Rs
మరియు
దండే శ్రీనివాసరావు ....JDR
To
దండే శ్రీనివాసరావు
S/o యానాదయ్య,
R/o డోర్ నెంబర్ : 36/72/61, 1st ఫ్లోర్,
ఆయ్యాన్ కాస్టిల్ అపార్ట్ మెంట్,ప్లాట్ నెంబర్101,
మంగమూరు రోడ్డు, శంకరనారాయణ కళ్యాణ మండపం ఎదురు, ప్రకాశం జిల్లా.
పై నెంబర్ EPని DHRs నీపై డిక్రి బాకీ రాబట్టుకొనుటకు EP షెడ్యూలు ఆస్తిని జప్తు చేసి సేల్ జరుపుటకు దాఖలు చేయగా సదరు EPలో నీకు సేల్ నోటీసు నిమిత్తం తేదీ:09-10-2025కి వాయిదా అయియున్నది కావున ఆరోజు ఉదయం గం 10.30 నిమిషాలకు నీవు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల నీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియ జేయడమైనది
ఒంగోలు
తేది: 01-10-2025 ఇట్లు
వద్దినేని రామమూర్తి
మారెళ్ళ చంద్రశేఖర్
DHRs తరపు న్యాయవాదులు
ఒంగోలు

CHANGE OF NAME
I, NAYANALA NAGANJANEYULU (Old Name), S/o. ANJANEYULU, Resident of D.No.31-630/1, Vasavi Nagar, Addanki Town, Addanki Mandal, Bapatla District , Andhra Pradesh-523201. have changed my name from NAYANALA NAGANJANEYULU to NYNALA NAGANJANEYULU as per affidavit dated 01-10-2025 before public Notary,Ongole.

Dr. Samuel George Institute of Engineering & Technology
(An Autonomous Institute with NAAC 'A' Grade)
(Approved by AICTE, New Delhi, Permanently Affiated to JNTUK Kakinada.)
(Recognized under Section 2(f) of UGC, An ISO 9001:2015 Certified Institution.)
SGIT B.O - 523320, George Town, Darimadugu (V), MARKAPUR (M), Prakasam Dist, A.P., India.
e-mail: sgit.principal@gmail.com Website: www.drsgiet.ac.in University College Code: 35
Mobile: 9618257287, 9849332122
SPOT ADMISSIONS NOTIFICATION FOR APECET-2025, (LE)
APECET-2025 qualified and possessing 45% and above for OC and 40% and above for BC/SC/ST or who have passed - Diploma/B.SC Examination with 45% and above for OC, 40% and above for BC/SC/ST and who have not taken admission in any college so far may attend for spot admissions in this college along with all original certificates on 06/10/2025.
Contact: 9440242501,9963333124
PRINCIPAL
Dr. SAMUEL GEORGE INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
MARKAPUR-523 316, Prakasam Dist

ప్రజాశక్తి 3
గురువారం 2 అక్టోబర్ 2025

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

పిపిఈ కిట్లు అందజేసిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. 'స్వచ్ఛతాహి సేవా - 2025' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం ఒంగోలు పాత జడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో 'సఫాయి మిత్ర సురక్ష సివిర్ - ప్రత్యేక మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ పి. రాజాబాబు, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెడుతున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పిపిఈ కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన పారిశుధ్య కార్మికులకు పిలుపునిచ్చారు.

పారిశుధ్య కార్మికులతో మంత్రి, కలెక్టర్

ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు

పారిశుధ్య కార్మికులు ఆత్మస్థైర్యంతో, ఆత్మ గౌరవంతో జీవించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రాజా బాబు హామీ ఇచ్చారు. రోగాల బారిన పడకుండా పరిసరాలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులే ప్రజలకు దేవుళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. సేవల కోసం ఆసుపత్రికైనా, ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా వెళ్లి గుర్తింపు కార్డు చూపిస్తే విఐపిలకు ఇచ్చే గౌరవాన్ని పారిశుధ్య కార్మికులకు కూడా ఇచ్చేలా ఆదేశాలు జారీ చేస్తానని కలెక్టర్ ప్రకటించారు.

సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు డిపిఒ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రిమ్స్, కిమ్స్, శ్రీరామ్, ఆస్టర్ రమేష్, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వైద్యులతో పారిశుధ్య కార్మికులకు పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా క్లాప్ మిత్రలు 1820 మంది, పారిశుధ్య కార్మికులు 1215 మంది ఉన్నారన్నారు. వీరందరికీ కొబ్బరి నూనె, సబ్బులు, మాస్కులు, యూనిఫారాలు, యాప్రాన్లు, చెప్పులు, హ్యాండ్ గ్లోవ్స్ ఇస్తున్నట్లు వివరించారు. వీరికి ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లు అందించి సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఒ బి. చిరంజీవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ. బాల శంకరరావు, డిఎం,హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

వైఫల్య 'కూటమి'

- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అన్ని వర్గాల్లో అసంతృప్తి

- వైసిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అధికారం చేపట్టిన పదహారు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందినట్లు వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఏటా రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్న హామీ హామీగానే ఉందన్నారు. రాష్ట్రంలో రూ.36 వేల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు గిట్టుబాటు ధర లభించక రైతుల వద్ద నిల్వలు పేరుకుపోయి ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు మొదలు రైతులు, ఉద్యోగ, కార్మికు లు, కూటమి ప్రభుత్వ తీరుపట్ల ఆందోళన, అభద్రతకు గురవుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యాధులు ప్రబలుతున్నా నివారణ చర్యలు చేపట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఏడాదిన్నర కాలంలోనే తమ నేత జగన్ మోహన్‌రెడ్డికి సన్నిహితంగా ఉండే నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి వేధింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి బెదిరింపులకు ఏ ఒక్కరు కూడా భయపడవలసిన అవసరం లేదని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున, ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి తాడిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కెపి నాగార్జునరెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తా శివ శంకర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వజ్రా భాస్కర్ రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు, కనిగిరి అసెంబ్లీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, పార్లమెంట్ స్టేట్ సెక్రటరీలు బొట్ల రామారావు, కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు కాకుమాను రాజశేఖర్, రాష్ట్ర మాదిగ మాజీ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు టౌన్ ప్రెసిడెంట్ కటారి శంకర్, పుత్తా శివశంకర్‌రెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

'వాహనమిత్ర'కు దరఖాస్తు చేసుకొనేదెలా..?

డిజిపేట సచివాలయంలో సిబ్బంది కొరత

పదిరోజులుగా తిరుగుతున్న ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

మండలంలోని డిజిపేట సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో ఆటోడ్రైవర్లు వాహనమిత్రకు దరఖాస్తు చేసుకునే వీలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వాహన మిత్ర పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం వాహనదారులకు అవకాశం కల్పించారు. ఈ సచివాలయంలో డిఏగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి గత నెల 21 నుంచి సెలవులో ఉన్నారు. ఆమె స్థానంలో వేరే వారిని ఎవరినీ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనమిత్ర పథకానికి గ్రీవెన్స్ రైడ్ చేసేందుకు గత నెల 10 రోజుల నుంచి సచివాలయం చుట్టూ తిరుగుతున్నట్లు ఆటో డ్రైవర్లు షేక్ మహమ్మద్ రఫీ, షేక్ నాగూర్ సాహెబ్, షేక్ కాజా మస్తాన్‌లు వాపోయారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు డిజీపేటలో అధికారులు లేకపోవడంతో బుధవారం సిఎస్పురం సచివాలయంకు వెళ్లినట్లు చెప్పారు. అయితే ఏ సచివాలయం పరిధిలోని వారు ఆ సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని అక్కడ అధికారులు చెప్పినట్లు వారు తెలిపారు. అధికారులు స్పందించి డిజిపేట సచివాలయంలో సిబ్బందిని నియమించి వాహన మిత్ర పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు తమకు అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.

సచివాలయం చుట్టూ తిరుగుతున్న ఆటో డ్రైవర్లు

ఆదాయంపై నిరంతరం పర్యవేక్షించాలి

అధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గనుల శాఖ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంపై నిరంతర పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో బుధవారం గనులు, ఏపిఎండిసి, పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి, రవాణా, ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని గనుల విస్తీర్ణం, వాటి రకాలు, లభిస్తున్న ఉపాధి, రవాణా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు వంటి వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఆయా వివరాలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కలెక్టరుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం ఇదే సమయానికి 18 శాతం వృద్ధి ఉన్నట్లు గనుల శాఖ ఉప సంచాలకులు టి.రాజశేఖర్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రభుత్వం మన జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం 80,000 మెట్రిక్ టన్నుల ఇసుక జిల్లాలోని 12 స్టాక్ యార్డులలో అందుబాటులో ఉందన్నారు. సమావేశంలో కాలుష్య నియంత్రణ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాఘవరెడ్డి, డిటిసి ఆర్.సుశీల, ఆర్టీసీ ఆర్ఎం జి.సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ట్రంప్ విధానాలతో భారతీయ విద్యార్థులకు నష్టం

ప్రజాశక్తి-పీసీపల్లి : ట్రంప్ విధానాలతో భారతీయ విద్యార్థులకు ఇబ్బందికరమేనని పీసీపల్లి చెరువు చైర్మన్ వి.పెద్దన్న అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పిసిపల్లిలో వాకర్స్‌కు మరియు బీటెక్ విద్యార్థులకు సిపిఎం ముద్రించిన "అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకిద్దాం" అనే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ పంపిన కార్యక్రమంలో కరపత్రాన్ని చదివిన పెద్దన్న మాట్లాడుతూ ట్రంప్ నిర్ణయాల వలన భారతీయులు అమెరికా వెళ్లి చదువుకోవాలన్నా, ఉద్యోగాలు చేయాలన్నా 88 లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇది అమెరికా వెళ్లి ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ ఉద్యోగులపై, విద్యార్థులపై తీవ్ర పెనుభారం అని అన్నా రు. ఈ కార్యక్రమంలో గంధం రమణయ్య, కోండ్రు రాహుల్, బీటెక్ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న సీపీఎం నాయకులు

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఏడాది పాలనపై ప్రజాశక్తి ప్రత్యేక సంచికను బుధవారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పీసీపల్లి**

రోడ్డు మీద బోల్తా పడిన లారీ

అదుపు తప్పి లారీ బోల్తా

ప్రజాశక్తి-శింగరాయకొండ

డ్రైవర్ నిద్ర మత్తులోకి జారడంతో లారీ డీవైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ఘటన శింగరాయకొండ వద్ద జాతీయ రహదారి పరిధిలోని రన్‌వేపై బుధవారం చోటు చేసుకుంది. కావలి వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్ర మత్తులోకి జారుకోవడంతో జాతీయ రహదారి పరిధిలోనికనుమళ్ల-కలికివాయి మధ్యలో రన్‌వేపై అదుపు తప్పి డీవైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ఆ సమయంలో వెనుక నుంచి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న హైవే పోలీసులు వెంటనే స్పందించారు. జాతీయ రహదారి మీద వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని పొగాకు బోర్డు వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ షేక్ ఖదీర్ తీవ్రంగా గాయపడ్డాడు. కొనకనమిట్ల మండలం పెదారికట్ల గ్రామానికి చెందిన ఖదీర్ బెంగళూరు నుంచి దసరా పండుగ సందర్భంగా తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. తండ్రి వలితో కలిసి కనిగిరికి ద్విచక్రవాహనంపై వచ్చిన ఖదీర్ తిరుగు ప్రయాణం లో మార్గమధ్యలో తండ్రి బ్యాగ్ మర్చిపోయిన విషయం తెలిసి, బ్యాగ్ తీసుకొచ్చేందుకు ఒంటరిగా కనిగిరికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పట్టణంలోని పొగాకు బోర్డు వద్ద కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఖదీర్ రోడ్డుపై పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలు కాగా, అధిక రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని కనిగిరి కమిటీ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం బంధువుల సహకారంతో మెరుగైన చికిత్స కోసం ఒంగోలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

గాయపడిన ఖదీర్

ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్ : మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోవిలంపాడు గ్రామ సర్వే నెంబరు 215-1లో ప్రభుత్వ భూమిని కొంతమంది అక్రమంగా ప్రవేశించి నిర్మాణాలు చేస్తున్నట్టు ఫిర్యాదు రావడంతో నిలుపుదల చేసినట్లు చెప్పారు. ఆ విధంగా ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ ఆక్రమణదారులు లెక్కచేయకుండా మరల నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బుధవారం అక్రమంగా నిర్మాణం చేపడుతున్న షేక్ ఇమాం సాహెబ్, నూర్జహాన్, ఖాదర్ వలీ, మరియు నౌషాద్‌లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

ఆర్‌టిసి బస్టాండ్‌లో చోరీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ : ఒంగోలు ఆర్‌టిసి బస్టాండ్‌లో బుధవారం ఇద్దరు ప్రయాణికుల వద్ద నుంచి బంగారం, నగదు దోచుకున్నారు. బస్టాండ్ ఔట్ పోస్టు పోలీసులు అందించిన సమాచారం మేరకు.. ఒంగోలు రూరల్ మండలం సర్వేరెడ్డిపాలెంకు చెందిన పోపూరి సుమతి పర్చూరు వెళ్లేందుకు అత్యంత రద్దీగా ఉన్న ఇంకొల్లు బస్సు ఎక్కే ప్రయత్నం చేసింది. బస్సులో తీవ్ర ఒత్తిడి గుర్తించిన ఆమె తన పర్సు చూసుకోగా 10 సవర్ల బంగారం పోయినట్లు గుర్తించి ఔట్ పోస్టులో ఫిర్యాదు చేశారు. కాగా కొత్తపట్నం మండలం అల్లూరుకు చెందిన కనపర్తి సువార్తమ్మ ఇంకొల్లు వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా ఆమె పర్సులో రూ.9 వేలు నగదు చోరీ చేసినట్లు గుర్తించి ఔట్ పోస్టులో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వరదలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నీట మునిగిన పంట పొలాలు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణా నది వరదలకు నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. వరదల వల్ల పనులు లేకపోవడం వల్ల నష్టపోయిన వ్యవసాయ కూలీలు, పేదలకు ప్రతి ఇంటికి రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు, తోకలవానిపాలెం సర్పంచి టి కృష్ణమోహన్ కోరారు. మూడు నెలల పాటు ఉచితంగా నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత మూడు రోజుల నుండి కృష్ణానది వరద నీరు వస్తున్న దృష్ట్యా భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంట పొలాలను సిపిఎం బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా బృందం అనేక గ్రామాల్లో రైతులు, పేద ప్రజలను కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రైతులు, కౌలు రైతులు, పేదల సమస్యలు చెప్పుకున్నారు. గతేడాది వరదలు వచ్చి పంటలను నష్టపర్చాయని, దాని నుండి రైతులు తేరుకోక ముందే మరల వస్తున్న వరద వల్ల వాణిజ్య పంటలు నష్టపోయామని రైతులు తెలిపారు. దీనివలన రైతులు, కౌలు రైతులు మరింత నష్టపోయినట్లు సిపిఎం బృందం ఎదుట వాపోయారు. పేదలకు మూడు నెలల పాటు పనులు దక్కే పరిస్థితి లేదని, దీని వలన ఇబ్బందులు పడుతున్నామని, ఆర్థిక సహాయం, మూడు నెలల పాటు నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కొంతమేర నష్ట పరిహారం అందిస్తున్న, అవి పంటల పెట్టుబడి రావడం లేదని ఈ ఆరేళ్లలో నాలుగు సార్లు వరదలు వచ్చి పంటలు నష్టపోయారని అన్నారు. నష్టపోయిన పంటలకు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని మరింత రెట్టింపు చేసి రైతులు, కౌలు రైతులకు ఇవ్వాలని, గ్రామాల్లో వరద తగ్గిన తర్వాత నీరు పోయే విధంగా మురుగు కాలువ తీయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. రైతులు రెండో పంట వేసుకునేందుకు రాయితీపై విత్తనాలను అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న ఉచిత బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను మూడు నెలలపాటు అందించాలని కోరారు. వరదలకు భట్టిప్రోలు, కొల్లూరు మండలంలోని లంక గ్రామాల చుట్టూ వరద నీరుచేరిన నేపథ్యంలో నీట మునిగి, మునగకపోయిన ప్రతి కుటుంబానికి రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి సుధాకర్, సిపిఎం కొల్లూరు మండల కార్యదర్శి వేమలపల్లి వెంకట రామయ్య, భట్టిప్రోలు కార్యదర్శి పి మనోజ్ కుమార్, కె రామస్వామి, బి సుబ్బారావు, వి సుమంత్ పాల్గొన్నారు.

మంత్రితో మాట్లాడుతున్న రైతు నాయకులు రామకోటయ్య

బర్లీ పొగాకు మొత్తం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల రామ కోటేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారధి వివిధ ప్రారంభోత్సవాలకు వచ్చిన సందర్భంగా రైతు సమస్యలపై రైతు నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.270 కోట్లు కేటాయించి కొంత పొగాకు కొనుగోలు చేసిందని, ఇంకా 30శాతం పొగాకు రైతుల వద్ద మిగిలి ఉందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన డబ్బు రూ.100 కోట్లకు పైగా కొనుగోలు చేసిందని అన్నారు. మిగిలిన డబ్బుతో నిల్వ ఉన్న పొగాకు కొనుగోలు చేయించి నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. గత ప్రభుత్వం మొదటి విడత సర్వే చేసిన గ్రామాల భూముల రీ సర్వే భూ సమస్యలు పరిష్కరించక పోగా మరికొన్ని కొత్త సమస్యలతో రైతులు ఇబ్బంది పడే పరిస్థితులు దాపురించాయని తెలిపారు. బ్యాంకు రుణాలు తీసుకోవాలన్న ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్య పరిశీలించి గతంలో చేసిన రీ సర్వేను ఆన్లైన్ సిస్టంను రద్దు చేసేలా చర్యలు చేపట్టేలా కృషి చేయాలని కోరారు. స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు వణుకూరి శ్రీనివాసరెడ్డి రైతులు ఉన్నారు.

పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

అర్హులైన లబ్ధిదారులు అందరికీ పిన్షన్లను సకాలంలో అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. రామకృష్ణాపురం, పట్టణంలోని 16వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సందర్భంగా ఆయన స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఒ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ రషీద్, చీరాల, వేటపాలెం తహశీల్దారులు గోపికృష్ణ, గీత, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్ పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న నరేంద్ర వర్మ

బాపట్ల : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వికలాంగుల జీవితాలకు కూటమి ప్రభుత్వం మరింత ఆసరా కల్పించిందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలో వెంగళ విహార్ చర్చి వద్ద లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. పేదలకు భరోసా ఇచ్చేందుకే ఇంటివద్దకే పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ రఘునాథరెడ్డి, టిడిపి పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ్య, వసుమర్తి యోనా పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లందరికీ వాహనమిత్ర ఇవ్వాలి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన ట్రాన్స్ పోర్ట్, ఆటో డ్రైవర్లు అందరికీ తరగతులు లేకుండా వాహన మిత్ర అందజేయాలని సిఐటియు జిల్లా ట్రెజరర్ సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్లోని ఆటో స్టాండ్ యూనియన్ సమావేశం చెరుకుపల్లి, భవానిపురం ప్లాట్స్ వద్ద నిర్వహించారు. విజయ రాజకుమార్ అధ్యక్ష వహించారు. సిఐటియు నాయకులు మణి లాల్ మాట్లాడుతూ షరతులు లేకుండా వాహన మిత్రను డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లు అందరికీ అమలు చేయాలని కోరారు. వాహన మిత్రను రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రయాణికులకు అందుబాటులో ఆటోలు నిలపడానికి స్టాండ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అధిక పెనాల్టీలు విధించే జిఒ 21 రద్దు చేయాలని అన్నారు. వాహన మిత్ర రూ.15వేలు ప్రకటించి దసరాకు ఖాతాల్లో వేస్తామని 300 యూనిట్లు, ఐటి రిటన్స్, చలానాల పెండింగ్ పేరుతో అనర్హులుగా ప్రకటించడం అన్యాయమని అన్నారు. ఈ నిబంధనలతో ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారని అన్నారు. ఆటో మోటారు కార్మిక సంఘాలతో చర్చలు జరుపలేదని అన్నారు. ఫ్రీ బస్సుతో నష్టపోయే 4 లక్షల మందికి ఎలాంటి సహాయం అందదని అన్నారు. ఎన్నికల హామీలైన పెనాల్టీల భారాలు తగ్గిస్తూ జిఒ 21 సవరించాలని కోరారు. ఆటో మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆటో స్టాండ్ డ్రైవర్లు రాము, మొహిద్దిన్, దుర్గారావు, కోటిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

వృద్ధులను సన్మానిస్తున్న దృశ్యం

రోటరీ ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రోటరీ క్లబ్ వృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విశ్రాంత ఉద్యోగుల సంఘానికి నిర్విరామంగా సేవలు అందిస్తున్న 91ఏళ్ల రావుల బాపయ్య చౌదరి, విశ్రాంత ఉపాధ్యాయులు పోపూరి శివరామ కోటేశ్వరరావును రోటరీ సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘ అధ్యక్షులు కొరిటాల రామారావు, సాంబశివరావు, చింతల సుబ్బారావు, కమాలుద్దీన్, ఎం శ్రీనివాస చిట్టిబాబు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనాల్లో రైతులకు మేలు చేయాలి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

వరదలపై సమీక్షిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి -కొల్లూరు, బాపట్ల జిల్లా

కృష్ణా నది వరదల కారణంగా నీట మునిగిన పంట పొలాల నష్టాల అంచనాలు తయారు చేయడంలో రైతులకు మేలు కలిగే విధంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులకు తెలిపారు. కృష్ణా నది వరదలపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కొల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, శాసన సభ్యులు నక్క ఆనంద్ బాబు, ఎస్పి బి ఉమామహేశ్వర్‌తో కలిసి సమీక్ష చేశారు. ప్రస్తుతం కృష్ణా నది వరద తగ్గు ముఖం పట్టిందని తెలిపారు. వరదలు తగ్గిన తర్వాత పంట నష్టాలు జాగ్రత్తగా రైతులకు మేలు చేసే విధంగా అంచనా వేయాలని అధికారులకు తెలిపారు. ఏ రకంగా రైతు నష్టపోకుండా మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. నుండి వరదనీరు వెళ్లిన తర్వాత గ్రామం మొత్తం శానిటేషన్ చేయాలని చెప్పారు. తాగునీటి పరీక్షలు చేయించి అంటూ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మాట్లాడుతూ కృష్ణానది వరదల కారణంగా రేపల్లె డివిజన్‌లో కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లో కొన్ని గ్రామాలు నీట మునిగాయని అన్నారు. 27 హ్యాబిటేషన్స్‌కు 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎంతమంది గర్భవతులు ఉన్నారనే వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆరా తీశారు. నష్టాల అంచనా లో ఏ ఒక్క రైతుకు నష్టం కలగకుండా చూడాలని అన్నారు. ఈ క్రాప్ లో నమోదైన పంటలకే కాకుండా అన్ని పంటలపై నష్టాలు లెక్కించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నది సముద్రంలో కలిసే 67 కిలోమీటర్ల కరకట్టలో సమస్యలేమీ లేవని కలెక్టరుకు వివరించారు. శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ గతేడాది వచ్చిన వరదల నుండి రైతులు ఇంకా కోలుకొని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ఇప్పుడు మరలా వరదలు రావడం బాధాకర పరిస్థితని తెలిపారు. ఎస్పి ఉమామహేశ్వర్ మాట్లాడుతూ రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఒ ప్రభాకర్, పౌరసరఫరాల అధికారి అమీర్ భాష, జెడి మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ జి సుభద్ర

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని జాగర్లమూడి ఎస్‌సి కాలనీలో తల్లులతో అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. పోషణ లోపం ఉన్న పిల్లలకు అవగాహన కల్పించారు. సిడిపిఒ జి సుభద్ర తల్లులు, పిల్లల గురించి వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు వివరించారు. పిల్లలు ఉండవలసిన స్థితిలో ఉంటే ఆ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉన్నట్లని తెలిపారు. వీటిలో ఏ స్థితిలోనైనా కొంచెం తక్కువగా లేదా మరింత తక్కువగా ఉంటే ఆ పిల్లవాడు, పిల్ల ఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉన్నదని తెలుసుకొని అవసరమైతే తగిన వైద్య సహాయం తీసుకోవటానికి ఉపయోగపడుతుందని అన్నారు. కనుక ప్రతి తల్లి తమ పిల్లల బరువు, ఎత్తు ప్రతి నెల అంగన్‌వాడి సెంటర్ నందు తీయించుకొని పోషణ స్థితిని అంచనా వేయించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు మునగాకు పొడిని తప్పనిసరిగా తమ దిన ఆహారంలో వాడాలని తెలిపారు. హాజరైన పిల్లల బరువు, ఎత్తు చూశారు. పోషణ మహా ప్రతిజ్ఞ తల్లులతో చేయించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుజాత, అంగన్‌వాడి కార్యకర్తలు కె సుజాతమ్మ, టి సునీత పాల్గొన్నారు.

వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి
- ఏడాది పాలన ,అభివృద్ధి పై
ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

ప్రజాశక్తి -కనిగిరి

వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా తాను కషి చేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏడాది పాలన, అభివద్ధి పై ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు సహకారంతో కనిగిరి ప్రాంతాన్ని అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పదవులతో పని లేకుండా అభివద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ జనరల్ మేనేజర్ ఎంఎల్వి.ప్రసాద్, బ్యూరో ఎస్.వి. బ్రహ్మం, జిల్లా సర్కులేషన్ ఇన్చార్జి ఎ. బ్రహ్మయ్య , డీసీఎంఎస్ చైర్మన్ శ్యామలాకాశి రెడ్డి, ఎఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, టిడిపి కనిగిరి పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మండల అధ్యక్షులు కొండ కష్ణారెడ్డి, కనిగిరి పిఎసిఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, టిడిపి నాయకులు బాలు ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, గంజిగుంట్ల శ్రీనివాసులు, మాలపాటి ఓబుల్ రెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అట్లా మల్లికార్జున్ రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, బొల్లా నాగేశ్వరరావు, నలదిమ్మి కొండారెడ్డి, కొంగలేటి సూర్యనారాయణ రెడ్డి, అట్లా అశోక్ రెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, సుదురుపాటి సుబ్బయ్య, మువ్వా రంగసాయి, గాయం తిరుపతిరెడ్డి, కత్తి తిరుపాలు, పువ్వాడి నాగరాజు, పరిమి ఈశ్వరయ్య, కె ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మీనిగా కాశయ్య, బి రమేష్, ఎంసీ మాలకొండయ్య, బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, వెంకట కొండయ్య, బొల్లా నరసింహారావు, చంచు కొండయ్య, ప్రజాశక్తి కనిగిరి డివిజన్ ఇన్చార్జి వై.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న అధికారులు

బాణా సంచా దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. దీపావళి పండుగ నేప థ్యంలో ఎస్పి ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపుల్లో నిల్వలు ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా బాణసంచా తయారీ కేంద్రాల్లో, విక్రయ కేంద్రాల్లో పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా బుధవారం తనిఖీలు చేశారు. ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వాహకులు ఫైర్ అధికారులు ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా షాపు నిర్వహిస్తున్నారా.. లేదా అని పరిశీలించారు.

మంత్రికి మొక్క అందజేస్తున్న ఎస్పి ఉమామహేశ్వర్

మంత్రిని కలిసిన ఎస్పి ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను జిల్లా ఎస్పి బి. ఉమామహేశ్వర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. కొల్లూరు ఎంపిడిఒ కార్యాలయంలో కష్ణా నది వరదలపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను జిల్లా ఎస్పి మర్యాదపూర్వకంగా కలిశారు.పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు.

పక్కా గృహాల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొండపి

ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన పక్కా గహాల నిర్మాణానికి ఒక్కొక్క దానికి రూ. 6 లక్షలు వంతున కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సంఘం సీనియర్ నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను వ్యవసాయ కార్మిక సంఘం బందం బుధవారం పరిశీలించింది. కొండపి పంచాయతీ, కట్టవారిపాలెం, పెరిదేపి, పెద్ద కళ్లగుంట గ్రామాల్లోని జగనన్న కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా పేదల కల సాకారం కావడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ పంచాయతీల్లో పరిధిలో లేఅవుట్లు ఏర్పాటు చేసి 184 మందికి స్థలాలు, పక్కా గహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతంలో కనీసం 3 సెంట్లు చొప్పున స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఇంటి నిర్మాణానికి కనీసం రూ. 6 లక్షల చొప్పున కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్నకాలనీలో పరిశీలిస్తున్న నాయకులు

గొర్రెల కాపరులకు రుణాలివ్వాలి : జిఎంపిఎస్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గొర్రెలు, మేకల పెంపకందారులకు పశుకిసాన్ క్రెడిట్ కార్డు (పికేసీసీ) ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సంఘ రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దు రామరాజు లీడ్ బ్యాంకు మేనేజర్‌ను బుధవారం కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 20 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నట్లు తెలిపారు. 45 పైగా పెంపకందారుల సహకార సంఘాలు ఉన్నట్లు తెలిపారు. అందులో 10 వేల మంది సభ్యులు తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ వత్తి ప్రత్యక్షం, పరోక్షంగా వేలాది మంది ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం అందిస్తున్నట్లు తెలిపారు. పెంపకం దారులు ఎక్కువగా చిన్న, సన్నకారు రైతులే కావడంతో అధిక వడ్డీలతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు.మేత, మందులు, షెడ్ల ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్కో పెంపకం దారునికి కనీసం రూ.5 లక్షల రుణం మంజూరు చేయాలన్నారు. తద్వారా వారికి ఉపాధి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చిట్టిబోయిన చిరంజీవి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

దుస్తులు అందజేస్తున్న నాయకులు

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి సచివా లయంలో పారిశు ధ్య కార్మికులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం ఎన్‌టిఆర్ భరోసా స్వోజ్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, సోమరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు శీలం సుబ్రహ్మణ్యం, పోనుగోటి శ్రీహరి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. కొండేపి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, 245 బూత్ కన్వీనర్ షేక్ ఫాజిల్, 243 బూత్ కన్వీనర్ మసనం రాజా, కంచాల ప్రసాద్,

రామలింగయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండ మండలం పాకల గ్రామ వైసిపి నాయకులు శెట్టి రామలింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హాస్పిటల్లో చికిత్స పొంది బుధవారం ఇంటికి వచ్చాడు. ఆదిమూలపు సురేష్ యువ సైన్యం ఆధ్వర్యంలో వైసిపి మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు రామ లింగయ్యను పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గొల్లపోతు గోవర్ధన్, పాకల గ్రామ అధ్యక్షుడు కేశవరపు కష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోకరెడ్డి, మాధవ, శ్రీను, వినోద్ మరియు శానంపూడి గ్రామ కన్వీనర్ శంకర్, యూత్ అధ్యక్షుడు వెంకరెడ్డి, విద్యార్థి విభాగం నాయకుడు నరేష్, మహిళా అధ్యక్షురాలు బుజ్జమ్మ,వేణు ,మురళి, నాగార్జున, వీరయ్య పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు వెంకటరమణ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వైసిపి సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరగుడి విజయ్ కుమార్‌ను వైసిపి నేతలు బుధవారం పరామర్శించారు. విజయకుమార్‌కు అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకునేందుకు వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, బాపట్ల జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున, ఎస్‌సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు విజయకుమార్‌ను పరామర్శించారు. రూ 50 వేల ఆర్థిక సాయం అందజేశారు.

జిఎస్‌టి తగ్గింపుపై ప్రచారం

ప్రజాశక్తి -కొత్తపట్నం : కొత్తపట్నం మండలం రంగాయ పాలెం గ్రామ పంచాయతీలో మండల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్. సువర్ణ ఆధ్వర్యంలో జిఎస్‌టి తగ్గింపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం గమడ్లపాలెం ,ఈతముక్కల, రాజుపాలెంలో జిఎస్‌టి తగ్గింపుపై ప్రచారం చేశారు. .ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ శేషుబాబు, ఇఒఆర్‌డి మూర్తి, పంచాయతీ కార్యదర్శులు అల్లయ్య, బాలాజీ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సుగుణాకరరావుకు నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు సౌత్ బీసీ కాలనీలో సిపిఐ సానుభూతిపరుడు కొండిబోయిన సుగుణాకరరావు బుధవారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంఆర్.బేగ్, సిపిఎం మండల సమన్వయ కమిటీ కన్వీనర్ టి. రాము, సిపిఐ మహిళా నాయకురాలు సుశీల, సిపిఐ కొండపి నియోజకవర్గ సహాయ కార్యదర్శి టంగుటూరి ప్రభాకర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహిళా పోలీసుకు సన్మానం

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు-1 గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా పనిచేస్తున్న ఆవుల శైలజ మెగా డిఎస్‌సిలో ఎస్‌ఎ (సోషల్) ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. బుధవారం రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, పోలీసు సిబ్బంది ఉపాధ్యాయురాలిగా ఎంపికైన శైలజకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. శైలజ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలలకు ఆశ్రయం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : తల్లిని కోల్పోయి, తండ్రి సంరక్షణ లేక వీధుల్లో తిరుగుతున్న ఏడేళ్ల బాలుడు, ఎనిమిదేళ్ల బాలికకు బొమ్మరిల్లు బాలల ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. కొత్తపట్నం రోడ్డులో బాలలను గమనించిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ వెంటనే ఈ విషయాన్ని జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్‌కుమార్ దష్టికి తీసుకెళ్లారు. బాలల తండ్రి తనకు సంరక్షణ కష్టమని అంగీకరించడంతో, జిల్లా బాలల కమిటీ సభ్యులు నీలిమ సూచనల మేరకు బాలలను రక్షణ, ఉన్నతి కోసం ఒంగోలు హౌసింగ్ బోర్డులోని బొమ్మరిల్లు బాలల ఆశ్రమంలో వారిని చేర్పించారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ

మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ఇంకొల్లు ర్యాలీలో శాసన సభ్యులు సాంబశివరావు

ప్రజాశక్తి - రేపల్లె

సామాన్యులకు జీఎస్టీ భారీ ఊరటనిచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కరపత్రం ఆవిష్కరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎపిలో డబుల్ ఇంజన్ సర్కార్ డబల్ బెనిఫిట్స్ కల్పించిందని అన్నారు. కమిషనర్ కె సాంబశివరావు, సంఘం డైరీ డైరెక్టర్ విఎస్‌కె ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధరరావు, జనసేన ఇన్‌ఛార్జి ఎం భాస్కరరావు, మేక రామకృష్ణ, దుర్గ మల్లేశ్వరస్వామి, జివి నాగేశ్వరరావు, తెలుగు మహిళ ప్రతినిధులు నాగశ్రీ గౌరీ రామకుమారి, నాగ లీల, లక్ష్మీ, నరసమ్మ, వై శ్రీలక్ష్మి, డిజె ప్రద, పి ప్రేమలత, పట్టాభి రామారావు, తాత ఏడుకొండలు, చింతల సుబ్బారావు, కనగాల వెంకటేశ్వరరావు, పి సాయికుమార్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : జిఎస్టిపై అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం జీఎస్టీ రెండు స్లాబులుగా కుదించి ప్రజలకు మేలు చేసిందని అన్నారు. ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

పంగులూరు : జిఎస్టి ధరలు తగ్గింపు పేదలకు ఊరటని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన జీఎస్టీ తగ్గింపు సభలో ఆమె మాట్లాడారు. ఎఒ డి సుబ్బారెడ్డి మాట్లాడారు. వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి 12శాతం నుండి 5శాతానికి తగ్గించినట్లు తెలిపారు. దీనివలన వ్యవసాయ పరికరాల ధరలు తగ్గుతాయని అన్నారు. అనంతరం రైతు సేవ కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ బి రాంబాబు, ఎపిఎం కోటేశ్వరరావు, సీసీ సాల్మన్, విఎవి మస్తాన్, శ్రావణి, ఎఈఓ రిబ్కా పాల్గొన్నారు.

ట్రాక్టర్ నడుపుతున్న చీరాల ఎమ్మెల్యే కొండయ్య

ర్యాలీలో పాల్గొన్న వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు

చీరాల : సాధారణ ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్ పాల్గొన్నారు.

యద్దనపూడి : ఎన్‌డిఎ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సరళీకరణలో భాగంగా వ్యవసాయ రంగంలో వున్న రైతులకు ట్రాక్టర్, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రిప్, స్ప్రింక్లర్ మొదలైన వాటిపై గతంలో వున్న జీఎస్టీ 12శాతం నుండి 5శాతంకు తగ్గించినట్లు ప్రత్యేకాధికారి డి ప్రకాశరావు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జావేద్, ఎంఎఒ గోపి, ఎఒ కుమారి, ఎఇఒ మధుప్రియ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని నూతలపాడులో వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను మంత్రి పార్ధసారధి, ఎంఎల్‌ఎ ఏలూరి సాంభశివరావు వివరించారు. ధరలు తగ్గుతాయని చెప్పారు. ఎఒ కె భాస్కరరావు పాల్గొన్నారు.

అద్దంకి : రైతుల సంక్షేమానికి ఎన్డీఎ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యవసాయ కార్పొరేషన్ సంచాలకులు నాగినేని రామకృష్ణ అన్నారు. ఎఎంసి నుండి బంగ్లా రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, తహశీల్దారు శ్రీచరణ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఎంపిడిఓ వరూధిని, ఎఎంసి డైరెక్టర్ చింతా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వేమూరు : జిఎస్‌టి సంస్కరణ ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడారు. ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి పాల్గొన్నారు.

వరద తగ్గినా..

అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కృష్ణానది వరద నీటి ప్రవాహంతో నీట మునిగి దెబ్బ తిన్న పంటల వివరాల సేకరణకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఆర్డీఓ, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాల వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికా రులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, హెబిటేషన్, పునరావా స కేంద్రాల ఇంచార్జిలతో వరద ప్రవాహ పరిస్థితిపై కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం బుధవారం నిర్వహిం చారు. పంట పొలాల్లో నీరు తగ్గిన వెంటనే నష్టం అంచనాకు ప్రతి 50 ఎకరాలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కృష్ణా నది నీటి ప్రవాహం తగు ముఖం పట్టిందని, అయినా అధికారులకు కేటాయించిన విధుల్లో ఉండాలని అన్నారు. అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

పెన్షన్ విధానంలో దేశానికే ఏపీ ఆదర్శం

సభలో మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం అమలు చేస్తున్నదని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పట్టణంలోని 24వ వార్డు, నేతాజీ నగర్లో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసి లబ్దిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి, ఇంటి వద్దకు వచ్చి అందిస్తున్నారాని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సేవలో ద్వారా ప్రతి నెల 1న పింఛన్లను ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఒక నెల పెన్షన్ తీసుకోకపోయినా అధైర్యపడవద్దని లబ్ధిదారుల కు తెలిపారు. ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెల నెలా పింఛన్లు అందిస్తూ ఎన్డీఎ ప్రభుత్వం గొప్ప సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ప్రతి నెలా 1న పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నెలకు రూ.2,700 కోట్లు, ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం రూ.6వేల పెన్షన్ ఇస్తున్నామని అన్నారు. ప్రజల బాధలు తెలుసుకునేందుకు ప్రతి నెలా 1న పెన్షన్ పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గనాలన్నది సీఎం చంద్రబాబు సూచనగా తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు. ఆర్‌డిఒ రామలక్ష్మి, తహశీల్దారు ఎం శ్రీనివాస రావు, కమిషనర్ కె సాంబశివరావు, సంఘం డైరీ డైరెక్టర్ విఎస్‌కె ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడ పాటి శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధరరావు, జనసేన ఇన్‌ఛార్జి ఎం భాస్కరరావు, టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ, దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యులు జివి నాగేశ్వరరావు, నాగశ్రీ గౌరీ రామకుమారి, నాగలీల లక్ష్మీ, నరసమ్మ, వై శ్రీలక్ష్మి, డిజె ప్రద, పి ప్రేమలత, పట్టాభి రామారావు, తాత ఏడుకొండలు, చింతల సుబ్బారావు, కనగాల వెంకటేశ్వరరావు, పి సాయికుమార్ పాల్గొన్నారు.

పెన్షన్ అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రైతులతో మాట్లాడుతున్న కెవివి ప్రసాద్

పంట కోల్పోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణమ్మ ఉగ్రరూపానికి వాణిజ్య పంటలు కోల్పోయిన రైతాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ డిమాండ్ చేశారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాల్లో నీటి మునిగిన వాణిజ్య పంటలను పరిశీలించారు. రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా వరద నీరు పంటలను ముంచేత్తి రైతాంగానికి కన్నీటిని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పూర్తి సబ్సిడీతో అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎపి పసుపు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎర్రగడ్డ వెంకటేశ్వరరావు, జవ్వాది సాంబశివరావు, సిపిఐ రేపల్లె, వేమూరు కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు, చేతి వృత్తిదారుల సమైక్య సభ్యులు పి శ్రీనివాసరావు, లంక గ్రామాల రైతులు కొమ్మినేని శ్రీమన్నారాయణ, కొసిరాజు సతీష్, దినకర బాబు, వి వెంకట్రావు, సుంకర సుమన్, దుర్గాప్రసాద్, కొండేటి బసవ పున్నయ్య, కె గోపి పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చిరువ్యాపారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - చీరాల

చిరు వ్యాపారులు, వీధి విక్రయదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. పట్టణంలోని బాపనమ్మ కళ్యాణ మండపంలో మెప్మా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి స్వనిధి 2.0లో భాగంగా వీధి విక్రయదారుల లోక్‌కళ్యాణ్ మేళా ఘనంగా నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.10.20 కోట్ల విలువైన రుణ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మెప్మా సిఎంఎం డిసిహెచ్ కొండయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రైనర్ షేక్ అలీ

ఒకేషనల్ శిక్షణ అభినందనీయం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయాపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో దసరా సెలవుల్లో ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్‌షిప్ గత నెల 22 నుండి 10 రోజులు శిక్షణ నిర్వహించారు. ఒకేషనల్ ట్రైనర్ ఆటోమోటివ్ ట్రేడ్ షేక్ అలీ, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ వెంకట శివరామకృష్ణ, ఎలమంద హీరో షోరూం, ఎలక్ట్రానిక్ రిపేర్ షాప్, ఇంటర్నెట్ సెంటర్లలో విద్యార్థులను దసరా సెలవుల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించారు. శిక్షణను ఎంఇఒ కెవి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హీరో షో రూమ్ యజమాని పొత్తూరి శ్రీ ప్రియ విద్యార్థులను అభినందించారు. ఉపయోగపడే అనేక విషయాలు నేర్చుకున్నామని విద్యార్థులు అరవింద్, వరప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ల ఇంస్ట్రక్టర్స్ సీఆర్పీ రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం దీప్తి

వేటపాలెం : మండలంలోని పందిళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు రిటైల్ సబ్జెక్టుకు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 1వరకు జుడియో షాప్ నందు ఇంటర్నెట్ షిప్ విజయవంతంగా పూర్తి చేశారు. హెచ్‌ఎం తలమల దీప్తి, ఎ వినోద అభినందించారు.

మాట్లాడుతున్న కమిషనర్ కె సాంబశివరావు

ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు వినియోగించొద్దు

ప్రజాశక్తి - రేపల్లె

పర్యావరణానికి హాని కలిగే తక్కువ మందం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు వినియోగించవద్దని కమిషనర్ కె సాంబశివరావు పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవ, స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా మటన్, చికెన్, చేపల షాపుల్లో తనిఖీలు చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పర్యావరణానికి హాని చేస్తాయని అన్నారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

డ్రోన్ శిక్షణ అభినందనీయం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఆధునిక సాంకేతిక యుగంలో డ్రోన్లు ఉపయోగించటం ద్వారా సులభతరంగా ప్రయోజనాలు పొందవచ్చని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక మారుతి ఐటిఐ కాలేజీలో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. డ్రోన్ శిక్షణ కేంద్రాన్ని ఇంకొల్లులో ఏర్పాటు చేయటం అభినంద నీయమని మారుతి ఐటిఐ కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ కారుమూడి శ్రీనివాసరావును అభినందించారు. 10వ తరగతి అర్హతగా 18నుంచి 65 ఏళ్ల వరకు డ్రోన్ శిక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, ఇంకొల్లు, పర్చూరు, చిన్నగం జాం, కారంచేడు టిడిపి అధ్యక్షులు నాయుడు హనుమంత రావు, షేక్ షంషుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి, పొద వీరయ్య, పాలేరు రామకృష్ణ, ప్రైవేట్ ఐటిఐ అసోసియేషన్ చైర్మన్ ఎల్‌జి శ్రీనివాసరావు, మణి, తహశీల్దారు ఎ శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

రక్తదానం ప్రాణ దానంతో సమానం

ప్రజాశక్తి - పర్చూరు

ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా రక్తదానం శిభిరం బుధవారం బివిఆర్ రోటరీ భవనంలో నిర్వహించారు. రోటరీ గవర్నర్ డాక్టర్ ఎస్‌వి రాంప్రసాద్, అమరావతి రీజియన్ బ్లడ్ డొనేషన్ చైర్మన్ వేణు గోపాల్, అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనే యులు, రత్న ప్రభాకర్, నాగబైరు శ్రీనివాసరావు, కోశాధికారి పంబి సదానందరెడ్డి, కోటా శ్రీనివాసరావు, పాబోలు ఉదయ భాస్కర్, రావి సత్యనారాయణ, కొల్లా నరేంద్ర కుమార్, కెఎస్ఆర్‌కె ప్రసాద్, నాగుబడి సుబ్బారావు, దండా శ్రీనివాస రావు, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖరరావు, కాలువ సత్యనారాయణ, మున్నంగి వెంకటసుబ్బయ్య, లక్కింశెట్టి లక్ష్మణరావు, రెడ్ క్రాస్ సొసైటీ కో ఆర్డినేటర్ జి లక్ష్మీ సుశీరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 51 మంది రక్తదానం చేశారు. గవర్నర్ రాంప్రసాద్ అభినందించారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని ముండ్లమూరు పంచాయతీలోని వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి నాయకుడు గోపన బోయిన ఆనందరావు (66) గత నెల 22న పొలంలో పని చేస్తూ ఉండగా పాముకాటుకు గురయ్యాడు. ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతితో ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. ఎఎస్ఐ వెంకటేశ్వరరెడ్డి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం దర్శి ఆసుపత్రికి తరలించారు.

నేడు మాంసం విక్రయాలు నిషేధం

ప్రజాశక్తి - అద్దంకి

గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని మాంసాహార దుకాణాల నిర్వాహకులు నేడు విక్రయాలు చేయవద్దని కమిషనర్ డి రవీంద్ర తెలిపారు. హెూటళ్లలో మాంసాహార విక్రయం నిషేధించినట్లు తెలిపారు. మాంసాహార విక్రయదారులు, మాంసాహార విక్రయి హెూటళ్ళు, నేడు షాపులు మూసి వేయాలని తెలిపారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాపట్ల : అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మాంసం, చేపలు, చికెన్ విక్రయాలు నిషేధమని కమిషనర్ జి రఘునాథరెడ్డి తెలిపారు. ఎవరైన ఉల్లంఘించి మాంసం, చేపలు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ గరటయ్య

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందాలని ఎపి ఖోఖో అసోసి యేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణ మ్మ జూనియర్ కళాశాల్లోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో సోమవారం నుండి జరుగుతున్న సూపర్ లీగ్ ఖోఖో పోటీలు బుధవారంతో ముగిశాయి. పోటీల్లో మొదటి స్థానాన్ని రైసింగ్ ఈగల్, ద్వితీయ స్థానాన్ని ఐరన్ బుల్స్, 3వ స్థానాన్ని ఫైర్ కింగ్స్ సాధించారు. గత మూడు దశాబ్దాలుగా గ్రామంలో ఖోఖో క్రీడకు ప్రాధాన్య తనిచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చిన్న గ్రామమైన పంగులూరు నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఖో ఖోను తీసుకెళ్లామని అన్నారు. దేశ చరిత్ర లోనే ఎక్కడ ఏ గ్రామంలో జరగనంతగా పంగులూరు లో ఖో ఖో ను నిర్వహించామని అన్నారు. ఖోఖో అంటే పంగులూరు అనే విధంగా చేశామని చెప్పారు. ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ డైరెక్టర్ మేకల సీతారామిరెడ్డి మాట్లాడారు. అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య సహకారంతో ఎన్నో క్రీడా పోటీలు నిర్వహిం చామని అన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఖో ఖో వంటి క్రీడను ప్రభావితం చేసిన సీతారామిరెడ్డి, గరటయ్యకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ ట్రెజరర్ షేక్ కాలేషా వలి, కరణం హను మంతరావు, రాయిని వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న బాచిన చెంచు గరటయ్య

క్లినికల్ సబ్జెక్టుల్లో సేవల రాయితీ పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

సమస్యల పరిష్కారం కోసం డాక్టర్లు చేస్తున్న సమ్మెకు ప్రజానీకం మద్దతు ఇవ్వాలని పంగులూరు పిహెచ్‌సి డాక్టర్ శివ చెన్నయ్య కోరారు. సమస్యల పరిష్కారం కోసం డాక్టర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో బుధవారం మాట్లాడారు. 2024- 25 విద్యా సంవత్సరంలో ఇన్ సర్వీస్ వైద్యులకు అన్ని క్లినికల్ సబ్జెక్టుల్లో 20 శాతం రిజర్వేషన్ ఉండేదని, 2025-26 విద్యా సంవత్సరానికి ఇచ్చిన జిఒ 99 ప్రకారం ఈ రిజర్వేషన్‌ను 15 శాతానికి తగ్గించి, కేవలం 7 క్లినికల్ సబ్జెక్టులకు పరిచయం చేశారని అన్నారు. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఇన్ సర్వీస్ డాక్టర్లకు ఉన్నత విద్యా అవకాశాలు దెబ్బతింటాయని అన్నారు. రూరల్ సర్వీస్ చేసిన వారికి న్యాయం జరగటం లేదని అన్నారు. మునుపటి విధంగా అన్ని క్లినికల్ సబ్జెక్టుల్లో 20శాతం ఇన్ సర్వీస్ డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వ సేవలో పని చేస్తున్న వైద్యులు, వారి సీనియారిటీ అనుభవానికి తగిన గుర్తింపు పొందటం లేదన్నారు. నిర్దిష్ట కాల పరిమితులు, ప్రమోషన్లు ఇవ్వటానికి టైం బౌండు సిస్టం అమలు చేయాలని కోరారు. గిరిజన, దూర ప్రాంతాల్లో పని చేసే వైద్యులు అనేక సవాళ్లు ఎదుర్కొం టున్నారని చెప్పారు. ఇతర విభాగాల్లో పనిచేసే వారికి స్పెషల్ అలవెన్సులు ఇస్తారని, వైద్యులకు మాత్రం అందటం లేదని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేకంగా ట్రైబల్ అలవెన్స్ మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ విరమణకు ముందు పదోన్నతి, ఇంక్రిమెంట్ తేదీలు సరిగా పడకపోవడం వలన చాలా మంది వైద్యులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరైతే పదవీ విరమణ సమయంలో ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. నేషనల్ ఇంక్రిమెంట్స్‌ను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీటిని అమలుపరిస్తే గ్రామీణ ప్రాంతాలకు వైద్యులు రావడానికి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. సర్వీసులో ఉన్న డాక్టర్లకు సమాన అవకాశాలు లభిస్తాయని, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు బలోపేతం అవుతాయని చెప్పారు.

డాక్టర్ శివ చెన్నయ్య

మార్కెట్‌లో నిబంధనల మేరకే విక్రయాలు

ప్రజాశక్తి - అద్దంకి

వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అద్దంకి, మేదరమెట్ల అన్నగారి సంత నందు అమ్మకం దారులు, వినియోగదారులకు మార్కెట్ కమిటీ నియమ నిబంధనలు ప్రకటించారు. ప్రతి ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే అన్నగారి సంత, ప్రతి బుధవారం మేదరమెట్లో జరిగే సంతలో అమ్ముకునే రైతులు, వ్యాపారులకు సూచనలు చేశారు. పంట పండించిన రైతులు మాత్రమే యార్డు లోపల వారికి కేటాయించిన స్థలంలో అమ్ముకునేందుకు అర్హులని తెలిపారు. విధిగా అమ్ముకునే వ్యాపారస్తులు మార్కెట్ యార్డ్ ఆవరణలోనే షెడ్ బయట అమ్ముకునేందుకు అర్హులుగా నిర్ణయించారు. ఎవరైనా ఎఎంసి నిర్ణయించిన ధరలకే సరుకు అమ్ముకోవాలని అన్నారు. యార్డ్ ఎంట్రెన్స్ నందు ఇబ్బంది కలిగే విధంగా వాహనాలు నిలిపి వ్యాపారాలు చేయడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. యార్డు బయట నామ్ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలబరాదని తెలిపారు. సంతకు వచ్చే వినియోగదారుల వాహనాలు, ఎలాంటి వాహనాలైన యార్డు లోపల పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ సంతలో అమ్మకంధాలుగాని, కొనుగోలుదారులు గాని సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ వినియోగించరాదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే మార్కెట్ కమిటీ చర్యలు తీసుకుంటుందని పాలకవర్గం తెలిపారు.

బాణాసంచా దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - అద్దంకి

దీపావళి పండుగ సంధర్భంగా టపాసులు, మందుగుండు సామగ్రిని ఇంట్లో, గోదాములో, మరే ఇతర ప్రదేశాల్లో అనుమతి లేకుండా నిల్వ చేయరాదని సిఐ ఆర్యుల సుబ్బరాజు హెచ్చరించారు. గతంలో దీపావళి పండగకు టపాసులు అమ్మడానికి తాత్కాలి కంగా అనుమతి పొంది, అమ్మగా మిగిలిన టపాసులు ఇంళ్లు, మరే ఇతర ప్రదేశంలో జాగ్రతలు తీసుకోకుండా నిల్వ ఉంచి, వాటి వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అక్రంగా నిల్వ ఉంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాణాసంచా దుకాణాలు తనిఖీ చేస్తున్న సిఐ

చుండూరిని సన్మానిస్తున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి

'చుండూరి'కి ఘన సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

సమాజహితైషి, సేవామూర్తి చుండూరి మురళీ సుధాకరరావు శింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా ఆయన నివాసంలో 'సాహితీ కౌముది' ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కెవి పోలిరెడ్డి తోపాటు నిమ్మరాజు నాగేశ్వరరావు, చప్పిడి వీరయ్య, కె పాపారావు, మలాది శ్రీనివాసరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, కుందా సుబ్బారావు అభినందనలు తెలిపారు. మురళీ సుధాకరరావు గోశాల సేవ, అన్నదాన సత్ర నిర్వహణ, రక్తదాన ప్రోత్సాహం, వైద్యసేవలు, సాహితీ సంస్థల్లో క్రియాశీలక భాగస్వామ్యం వంటి అనేక రంగాల్లో విశేష సేవలు అందించారని తెలిపారు. ఆయన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడంతో శింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానం అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తుందనే విశ్వాసం భక్తుల్లో వ్యక్తమవుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న విశ్వకర్మ సేవా ట్రస్ట్ సభ్యులు

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పంగులూరు

పేద విద్యార్థుల చదువులకు తమ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేసినట్లు విశ్వకర్మ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తక్కెల్లపాటి రామకృష్ణ తెలిపారు. అద్దంకికి చెందిన మనం జ్యోతి దంపతుల పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం కోరుతూ ట్రస్టును సంప్రదించారని, వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని ఆర్థిక సహాయం చేయడానికి ట్రస్ట్ నిర్ణయిం చిందని చెప్పారు. ట్రస్టు సభ్యులతో పాటు దాతలు నుండి విరాళాలు సేకరించి దాతల చేతులు మీదుగా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. పిల్లలు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని అన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, ట్రస్టు ఉపాధ్యక్షులు కొండముది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి టి నాగేంద్రప్రసాద్, కోశాధికారి రావినూతల శ్రీనివాసులు, చిన్నపల్లి మధుబాబు పాల్గొన్నారు.

అద్దంకి వైద్యశాలలో రక్తదానం చేస్తున్న దృశ్యం

మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించి మరింత ఆరోగ్యంగా ఉండాలని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి అభయాన్ వైద్య శిబిరం నిర్వహించారు. అద్దంకి పరిసర ప్రాంత ప్రజలు హాజరయ్యారు. ఎక్కువ మంది వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా మానసిక, చేవి, ముక్కు, గొంతు, చర్మ, గర్భిణీ స్త్రీలు, దంత, శస్త్ర చికిత్స, సాధారణ వ్యాధుల వైద్యు నిపుణు లు పరీక్షించి తగిన వైద్యం చేశారు. రోటరీ క్లబ్ సహకారం తో 10మంది రక్త దాతల ద్వారా రక్తం సేకరించారు. వైద్య శిభిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పి వెంకట్ కిరణ్, తేజస్వి, హరిబాబు, సందీప్, జి మెర్సీ, ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకిద్దాం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు

ప్రజాశక్తి -చీమకుర్తి

అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకిద్దాం, ట్రంపు టారిఫ్ టెర్రరిజం, మోడీ లొంగుబాటు విధానంపైన పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు తెలిపారు. మండల పరిధిలోని కెవిపాలెంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సభ నిర్వహించారు. ఈ సభకు బెజవాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కె. మాబు మాట్లాడుతూ ట్రంపు ప్రారంభించిన వాణిజ్య యుద్ధం మన దేశ వ్యవసారంగం, పారిశ్రామిక ఉత్పత్తిని, సేవారంగం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా, టెక్స్‌టైల్స్ గార్మెంట్, పట్టు రంగాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉద్యోగులు, కార్మికులు, రైతులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు దెబ్బతిని విద్యార్థులు, యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొని మన దేశ ప్రయోజనాలను కాపాడుకొనే మార్గాలను అందిపుచ్చుకోవాల్సిన బిజెపి ప్రభుత్వం ట్రంప్ అడుగులకు మడుగులు వేసే వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. మన దేశ స్వతంత్ర విధానానికి, సార్వ భౌమత్వానికి ముప్పు కలుగుతుందన్నారు. అమెరికా సామ్రాజ వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్న మైనదన్నారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే టెక్స్‌టైల్స్, సముద్రపు ఉత్పత్తులు, లెదరు, దుస్తులపై 2.5 శాతం నుంచి 50 శాతం వరకు పెంచారని తెలిపారు. దాదాపు రూ. 7 లక్షల కోట్లకు పైగా భారత్ ఎగుమతులపై ప్రభావం పడుతుందని తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్యం వల్ల వ్యవసాయ రంగం పూర్తిగా కార్పొరేట్ చేతుల్లోకి పోయిందన్నారు. రైతులు ఏ పంటలు వేయాలో అర్థం కాని పరిస్థితులలో ఏ పంట వేసినా గిట్టుబాటు ధరలు లేక సంక్షోభంలో కూరుకు పోయారన్నారు. ఈ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పేర్కొన్నారు. జిఎస్‌టి తగ్గించినా ధరలు తగ్గుతాయనే గ్యారెంటీ లేదని తెలిపారు. ప్రజలకు ప్రత్యక్షంగా లాభం జరిగే విధంగా సబ్సిడీ, సంక్షేమ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు కొల్లూరు వెంకటేశ్వర్లు, నల్లూరి కష్ణయ్య, రామారావు కంకణాల వెంకటేశ్వర్లు, నరసింహారావు, అక్కయ్య,ఓబుల్ రెడ్డి , కొండయ్య నరసింహారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

చౌకధరల దుకాణాల ద్వారా

నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఎన్నికల హామీల మేరకు చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఒంగోలు నగరం గాంధీనగర్ 4వ లైన్ లోని చౌకధరల దుకాణాన్ని సిపిఎం బందం బుధవారం సందర్శించింది. రేషన్‌షాప్ ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసరాల గురించి లబ్ధిదారులు, దుకాణ నిర్వాహకులతో మాట్లాడారు. కేవలం బియ్యం, పంచదార మాత్రమే అందిస్తున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చౌక దుకాణాల ద్వారా కందిపప్పు, గోధుమలు, పామాయిల్, గోధుమ పిండి తదితర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో అన్ని రకాల వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కేరళ తరహాలో అన్ని నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు తంబి శ్రీనివాసులు, సయ్యద్ హుస్సేన్,భావన రాజ్యలక్ష్మి, దాసు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణంలో పరిశీలిస్తున్న నాయకులు

పేదల సంక్షేమమే లక్ష్యం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-మద్దిపాడు

పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. అందులో భాగంగా వస్తుసేవల పన్ను తగ్గింపు ఫలాలపై ప్రజల్లో విస్తతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మద్దిపాడులో సూపర్ జిఎస్‌టి – సూపర్ సేవింగ్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి పేదప్రజల సంక్షేమం కోసం రూ. 5 స్లాబులుగా ఉండే జిఎస్‌టిని రెండు స్లాబులు మార్చినట్లు తెలిపారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల వల్ల రాష్ట్రానికి సుమారు రూ.8 వేల కోట్ల ఆదాయం తగ్గుతుందన్నారు. ప్రతి కుటుంబానికి 10 నుంచి 15 శాతం సొమ్ము ఆదా అవుతుందన్నారు. గత నెల 22 నుంచి అమలులోకి వచ్చిన ఎస్‌టిసి తగ్గింపు వల్ల కలిగే లబ్ధి గురించి ప్రజలకు విస్తతంగా తెలియజేసి అవగాహన కల్పించేందుకు గ్రామ స్థాయి నుంచి సూపర్ జిఎస్‌టి – సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలి, వారి జీవన ప్రమాణాలు పెరగాలనే లక్ష్యంతో పలు స్లాబులుగా ఉంచే జిఎస్‌టిని రెండు స్లాబులకు తగ్గించినట్లు తెలిపారు. దీంతో వివిధ రకాల వస్తువుల ధరలు తగ్గినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. జిఎస్‌టిని రెండు స్లాబులకు తగ్గించడం వలన అనేక వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రకాష్, డిఆర్‌డిఎ పీడీ నారాయణ మాట్లాడుతూ జిఎస్‌టిసి తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లబ్ధి గురించి వివరించారు. అనంతరం సూపర్ జిఎస్‌టి– సూపర్ సేవింగ్స్‌పై ట్రాక్టర్లతో ర్యాలీలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మద్దిరాల వెంకటేశ్వర్లు, ఒంగోలు ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ కళావతి, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి అర్జున్ నాయక్, ఎపిఎంఐపి పిడి శ్రీనివాస రావు, తహశీల్దారు ఆదిలక్ష్మి, ఎంపిడిఒ జ్యోతి, ఎపిఎం కాకుమాను సుబ్బారావు, ఎపిఒ ధనుంజయ్ వర్మ, ఎఒ స్వర్ణలత, సిడిపిఒ ఇవాంజలిన్, టిడిపి రాష్ట్ర నాయకుడు అడక స్వాములు, టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్ బాబు పాల్గొన్నారు

మాట్లాడుతున్న మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

జిఎస్‌టి తగ్గింపుతో రాష్ట్రానికి పెట్టుబడులు

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - పర్చూరు, బాపట్ల జిల్లా

వస్తు సేవా పన్ను తగ్గింపుతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతాయని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఏపీ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి పర్చూరు మండలంలో మంత్రి బుధవారం విస్తతంగా పర్యటించారు. నూతలపాడు, తెలగపాలెం గ్రామాల్లో రూ.1.80 కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 70 డ్వాక్రా గ్రూపులకు రూ.2.50 కోట్ల రుణాలను చెక్కుల రూపంలో అందజేశారు. 20 మంది విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. మరో ఐదుగురికి రూ.2.50 లక్షల విలువచేసే ట్రైసైకిళ్లు అందజేశారు. అనంతరం నూతలపాడులో రూ.4 కోట్లతో నిర్మించిన టిటిడి కళ్యాణ మండపాన్ని మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వస్తు సేవా పన్ను తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల కొనుగోలులో రూ.15 వేలు మిగులుదల ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8 వేల కోట్లు నష్టం వస్తునప్పటికీ ప్రజా ప్రయోజనం కోసం అమలు చేస్తుందన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి : ఏలూరి

ఇచ్చిన మాట నిలబెట్టుకుని, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.80 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. మరో రూ.85 లక్షలతో ఆర్ అండ్ బి రహదారుల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 20 మిలియన్ కిలోల నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేశామన్నారు. అదనంగా మరో 20 మిలియన్ల పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని కోరారు. పొగాకు కొనుగోలుకు రూ.270 కోట్లను ప్రభుత్వం కేటాయించగా, ఇప్పటివరకు కేవలం రూ.130 కోట్లు మాత్రమే ఖర్చయిందన్నారు. మిగిలిన పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసేలా అనుమతులు ఇవ్వడానికి సిఎం దష్టికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి
కనిగిరి ఎమ్మెల్యే
ఏడాది పాలన
ప్రత్యేక అనుబంధం
ప్రకాశం జిల్లా 24 పేజీలు 2025
ADVT FEATURE

అభివృద్ధిలో ఆదర్శప్రాయుడు ఉగ్ర

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

స్నేహశీలి.. మృదు స్వభావం.. సేవాదృక్పథం.. మానవతాదృక్పథం.. వంటి లక్షణాలున్న వ్యక్తులు రాజకీయాల్లోకి వచ్చినా అదే పంథాలో వెళ్లడం కీలకం. ఇదే తరహా శైలిలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఉన్నారు. ఆయన ఇప్పుడు కరువుసీమ కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. రాజకీయాలకు ఆయన కొత్త కాదు. అన్ని ఒడిదుడుకులూ ఎదుర్కొన్నారు. ఎత్తుపల్లాలను చూశారు. మంచీచెడూ ఆయనకు తెలుసు. ఇప్పుడు పరిణితి గల రాజకీయనేతగా ఎదిగారు.

మొదట కాంగ్రెసు పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాక తన శక్తి మేరకు అభివృద్ధి పనులు చేపట్టిన ఆయన తర్వాత రాష్ట్రం చీలాక మారిన రాజకీయ పరిణామాల్లో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. 2019లో తెలుగు దేశం నుంచీ పోటీ చేసి ఓటమి చూశారు. నియోజకవర్గాన్ని వీడకుండా సేవా కార్యక్రమాలు కొనసాగించారు. తన ఇంటినే కుట్టుమిషన్ కేంద్రంగా మార్చి మహిళలకు శిక్షణ ఇచ్చారు. ప్రజల్లో ఉండటమే ఎజెం డాగా పెట్టుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా బెదరకుండా రాజకీయంగానూ గట్టిగా నిలబడ్డారు. పార్టీ క్యాడర్‌కు వెన్నుదన్నుగా నిలబడ్డారు. సామాజికంగా కనిగిరి ప్రాంతం తెలుగుదేశం పార్టీకి అంత సానుకూలంగా లేకున్నా అన్ని శక్తులూ ఒడ్డి గెలిచారు. ప్రజల్లో మమేకమయ్యారు. ఉగ్ర మంచి వ్యక్తి అనే పేరు తెచ్చుకునేందుకు చాలా కష్ట పడ్డారు. ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేశారు. అదే పట్టుదలతో నియోజకవర్గ అభివృద్ధికి

▶ 9లో

హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నటువంటి
నాయకుడిగా.. సాయం కోరిన వెంటనే
స్పందించేటటువంటి సేవకుడిగా...
అందరి ప్రేమని అక్కున చేర్చుకున్నటువంటి ఆప్తుడిగా...
రాణిస్తున్నటువంటి రాజకీయ నాయకుడు,
ఆదర్శ ప్రాయుడు... కనిగిరి శాసనసభ్యులు
శ్రీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజాసేవలో
ఏడాది పూర్తిచేసుకుని రెండవ
వసంతంలో కొనసాగుతున్న శుభ సందర్భంగా
ఇవే మా హార్దిక శుభాకాంక్షలు....
జి. వి. శ్రీనివాస వర్మ
చింతపూడి గ్రామం, సి.యస్.పురం మండలం

గంగా టెంపుల్ ఎదుట నిర్మించిన సిమెంట్ రోడ్డు

శాశ్వత అభివృద్ధికి శ్రీకారం

పువ్వాడి నాగరాజు, టిడిపి నాయకులు, పెద అలవలపాడు

ప్రజాశక్తి-పీసీపల్లి

డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శాశ్వత అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే కొన్ని శాశ్వత, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పెద్ద పీట వేశారు. అందులో భాగంగా 13వ శతాబ్దంలో ఏర్పాటైన పాలేటి గంగమ్మ గుడి వద్దకు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి భక్తులు వేల సంఖ్యలో వస్తారు. మే నెలలో జరిగే పాలేటి గంగమ్మ తిరునాళ్లకు ఈ సంవత్సరం సుమారు లక్ష మందికి పైగా భక్తుల హాజరయ్యారు. కానీ ఇంతవరకు గుడి ఆవరణలో భక్తులు గుడి చుట్టూ తిరిగేందుకు ఎలాంటి రోడ్డు సౌకర్యం లేదు. తిరణాళ్లతో పాటు ప్రతి ఆదివారం మంగళవారం రోజుల్లో కూడా ఎక్కువ మంది భక్తులు తమ మొక్కులు చెల్లించుకునేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఉగ్ర నరసింహారెడ్డి శాసనసభ్యులు కావటంతో 20 లక్షల రూపాయల నిధులతో పాలేటి గంగమ్మ గుడి చుట్టూ భక్తులు తిరగటానికి విశాలమైన సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా అనేక గ్రామాలకు కూడా సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి దీర్ఘకాలిక అభివృద్ధికి పాటుపడుతున్నారని పువ్వాడి నాగరాజు తెలిపారు.

ప్రగతి పథంలో కనిగిరి

ఏడాది పాలనలో అభివృద్ధి పరుగు

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సారథ్యంలో యువగళం సారథి నారా లోకేష్ సహకారంతో కుంటు పడిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టి ఈ ఏడాది పాలనలో ఇది మంచి ప్రభుత్వం అనేలా అభివృద్ధి, సంక్షేమం కనిగిరి నియోజకవర్గంలో చేసి చూపించిన దార్శనికుడు అభివృద్ధి ప్రదాత కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏడాది పాలనలో అభివృద్ధి సూచికలు:

- వలసల జీవితాలకు ఫుల్ స్టాప్ పెట్టే తొలి అడుగు బయోగ్యాస్ ప్లాంట్
- కనిగిరిలో రూ.33 కోట్లతో రోడ్లు అభివృద్ధి
- రూ.130 కోట్లతో మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణం
- 561 మందికి సుమారు రూ 3.25 కోట్లు సీఎం సహాయ నిధి మంజూరు
- రూ.1.30 కోట్లతో శంకవరం రోడ్డు నిర్మాణం
- ట్రిబుల్ ఐటీ కళాశాల కనిగిరిలో ఏర్పాటుకు హామీ
- రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు
- రూ.1.85 కోట్లతో వెలిగండ్ల మండలం గన్నవరం బ్రిడ్జి పునః ప్రారంభం
- నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు
- రూ.1.58 కోట్లతో వసతి గృహాలు అభివృద్ధి
- సొంత నిధులు దాతల సహకారంతో 454 రోజులు అన్నా క్యాంటీన్ నిర్వహణ
- ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాల ద్వారా 24 వేల మందికి కంటి ఆపరేషన్లు
- సొంత నిధులు దాతల సహకారంతో కనిగిరి ప్రభుత్వాసుపత్రి ఆధునీకరణ
- రూ.12 కోట్ల భూ పరిహారంతో అడ్డంకులు తొలగించి నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులకు పునర్జీవం
- 110 లక్షలతో రైతు బజార్ నిర్మాణం
- విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత
- పామూరు మండలం మోపాడు ప్రాజెక్టు ఆధునికరణకు కృషి
- ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ శిక్షణ ద్వారా మహిళలు బాట
- ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో విద్యార్థుల సమస్యలకు పరిష్కారం
- పట్టించుకోని గొర్రెల మండిని తిరిగి పున ప్రారంభించారు
- కనిగిరి ఓవి రోడ్డుకు నూతన ఊపిరి
- ఆరోగ్యమే మహాభాగ్యం నాగిరెడ్డిపల్లిలో ఆధునిక వైద్య సేవలు ఆవిష్కరణ
- మోకాళ్ళ కీళ్ల మార్పిడి ఉగ్ర నరసింహారెడ్డి సేవకు నిదర్శనం
- ఎన్నో ఏళ్లుగా పామూరు లో నెలకొన్న రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం
- గ్రీన్ ఫీల్డ్ హైవేకి అడ్డంకులు తొలగింపు
- కనిగిరి ఆర్టీసీ డిపోకు 27 నూతన బస్సులు
- క్యాన్సర్ బాధితులకు ఆసరాగా ఉచిత వైద్య శిబిరం నిర్వహణ
- రూ.3 కోట్లతో ప్రతి గ్రామపంచాయతీలో గోకులం షెడ్లు ఏర్పాటు
- రూ.112.6 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైను ఆధునికీకరణ, పంపుసెట్లు ఏర్పాటు

ఎమ్మెల్యే సహకారంతో 'సిఎస్ పురం' అభివృద్ధి

మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్

ప్రజాశక్తి-సిఎస్ పురం

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సహకారంతో సిఎస్ పురం మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సిఎస్ పురం పంచాయతీలో అధ్వానంగా ఉన్న రోడ్ల స్థానంలో మూడు కోట్లతో సిమెంట్ రోడ్లు వేసినట్లు తెలిపారు. పంచాయతీలో ప్రతి వీధిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే మండలంలో చింతపూడు పంచాయతీలో రూ.60 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. పెదగోగుల పల్లి కంభంపాడు గ్రామాల్లో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఇప్పటికే మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే, మైదుకూరు-శింగరాయకొండ జాతీయ రహదారుల నిర్మాణంతో చాలా అభివృద్ధి జరిగిందన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేల నిర్మాణంలో భూములు కోల్పోయి నష్టపరిహారం రాని ఎంతోమంది రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవ తీసుకొని రైతులందరికీ నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేశారని తెలిపారు. భైరవకోన అభివృద్ధికి కూడా ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో సిఎస్ పురం మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

హృదయపూర్వక శుభాకాంక్షలు
పువ్వాడి నరేంద్ర
టిడిపి నాయకులు
పెదఅలవలపాడు
పువ్వాడి నాగార్జున
టిడిపి నాయకులు
పెదఅలవలపాడు
అభివృద్ధిలో ఆదర్శనీయులు.
ప్రగతిసాధనలో అగ్రగణ్యులు...
ప్రజాసేవలో నిస్వార్థపరులు...
మా ప్రియతమ నాయకులు...
కనిగిరి శాసనసభ్యులు..
డా॥శ్రీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఏడాదిపాలన పూర్తిచేసుకొని
రెండవ వసంతంలో కొనసాగుతున్న
శుభ సందర్భంగా
ఇవే మా హార్దిక శుభాకాంక్షలు
పువ్వాడి నాగరాజు
టిడిపి మండల నాయకులు,
పెదఅలవలపాడు, పిసిపల్లి (మం)

ఆ బ్రిడ్జికి 12 ఏళ్లకు మోక్షం

- మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఉగ్ర
- యుద్ధ ప్రాతిపదికన వంతెన నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - వెలిగండ్ల

చిత్తశుద్ధి ఉండాలి. దానికి అనుకూల వాతావరణం జత కలిస్తే ఎలాంటి పని అయినా, సమస్యనైనా పరిష్కరించవచ్చు. ఏళ్ల తరబడి మూలబడిన ఎలాంటి పని అయినా పట్టా లెక్కించవచ్చు.అందుకు నిదర్శనమే మండలంలోని గన్నవరం వంతెన నిర్మాణం. గన్నవరం, చెన్నంపల్లి,గండ్లోపల్లి గ్రామాలకు సంబంధించి శాశ్వత పరిష్కార మార్గమైన వంతెన అసంపూర్తిగా ఆగిపోయి 12 ఏళ్లు గడిచింది. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 2009లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు గన్నవరం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. అప్పట్లో పిల్లర్ల వరకూ పనులు జరిగిన తర్వాత పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో మూడు గ్రామాల ప్రజలు 12 ఏళ్లుగా నానా అవస్తలు పడ్డారు. వర్షం వస్తే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బడికి బంద్. ఆరోగ్యం బాగాలేక వైద్యశాలలకు వెళ్లాలన్న అవస్థలు తప్పడం లేదు. రైతులు పొలాలకు ఎరువులు తెచ్చుకోవాలన్న ఇబ్బందులే. ఇక బంధువులు అయితే ఆ మూడు గ్రామాల్లో జరిగే శుభకార్యాలకు వెళ్లాలంటే దారి లేదని వాయిదా వేసుకునే పరిస్థితి. ఈ క్రమంలో కదిరి బాబూరావు,బుర్రా మధుసూదన్ యాదవ్ ఇద్దరు ఎమ్మెల్యేగా పనిచేసిన ఎలాంటి ప్రయోజనం కలగలేదు. 2024 ఎన్నికల ప్రచారానికి ఆ గ్రామాలకు ఉగ్ర నరసింహ రెడ్డి వెళితే అక్కడున్న ప్రజలు వంతెన నిర్మాణ పనుల గురించి ఆయన దష్టికి తీసుకువచ్చారు. మీరు మొదలుపెట్టిన బ్రిడ్జిని మీరే పూర్తి చేయాలని ప్రజలు కోరారు.తాను ఎమ్మెల్యేగా గెలిస్తే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తేనే మీ గ్రామాలకు వస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సంబంధిత మంత్రులను కలిసి వంతెన నిర్మాణానికి పాత ఎస్టిమేట్ ప్రకారం రూ.1.86 కోట్లు మంజూరు చేయించారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం నిధులు సరిపోవని ఇంజినీర్లు అంచనా వేశారు. దీంతో రూ.2.20 కోట్ల నిధులు మంజూరు చేయించారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడానికి సిద్ధం అయ్యారు. అయితే కాంట్రాక్టర్లు ఈ బ్రిడ్జి నిర్మాణానికి ముందుకు రాలేదు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడితే నష్టం వస్తుందని కాంట్రాక్టర్లు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి నష్టం వస్తే ఆ నష్టాన్ని తాను భరాయిస్తానని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు. దీంతో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయించారు. ప్రతినెలా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తూ కాంట్రాక్టర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మాట మీద నిలబడి బ్రిడ్జిని ఛాలెంజ్ గా తీసుకొని పూర్తి చేయించారు. దీంతో ఆ మూడు గ్రామాల ప్రజలే కాకుండా ఈ దారి గుండా వెళ్లే పూలికుంట్ల, జాళ్ళ పాలెం నాగులవరం గుడిపాటి పల్లి గ్రామ ప్రజలకు దాదాపు పది కిలోమీటర్ల మేర ప్రయాణం కలిసి వస్తుందని ఆ గ్రామాల ప్రజలు అన్నారు. ఎట్టకేలకు ప్రారంభించిన వ్యక్తి మరల ఆ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయటంతో ఆ గ్రామాల ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణం పూర్తయిన గన్నవరం బ్రిడ్జి

గన్నవరం బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర (ఫైల్)

ఎమ్మెల్యే సహకారంతో సింగిల్ విండో అభివృద్ధికి కృషి

సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో సింగిల్ విండోను అభివద్ధి చేయడమే తన లక్ష్యమని సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి సబ్సిడీ విత్తనాలు, తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు కషి చేస్తానన్నారు. మార్కెట్ ద్వారా ఎరువులు కొరత లేకుండా చూస్తానన్నారు. రైతులు బ్యాంకు చుట్టూ తిరగకుండా సబ్సిడీ పథకాలు వారి ఇంటికి వచ్చేలా టిడిపి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న వగ్గంపల్లి వద్ద పెట్రోల్ బంకును ఎమ్మెల్యే పట్టుదలతో త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తాను గతంలో తెలుగు యువత అధ్యక్షుడిగా ఎనిమిది సంవత్సరాల పాటు పనిచేసినట్లు చెప్పారు. పామూరు పంచాయతీ 8వ వార్డు మెంబర్ గా, పామూరు -2 ఎంపీటీసీగా పనిచేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఆహార సలహా సంఘం సభ్యుడిగా, జన్మభూమి కమిటీ సభ్యుడిగా పనిచేసినట్లు తెలిపారు. తాను ఎంపీటీసీగా పనిచేసిన సమయంలో తన ప్రాదేశికం పరిధిలోని మట్టి రోడ్లను సిమెంట్ రోడ్లుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా చేసినట్లు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్‌గా కూడా రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

మండలాభివృద్ధికి కృషి

బొల్లా నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షుడు

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షుడు, ఎల్ఎన్‌పురం ఎంపిటిసి బొల్లా నరసింహరావు తెలిపారు. తమ తండ్రి బిఎంసి ప్రజల్లో మంచి పేరు ఉన్నట్లు తెలిపారు. ఆయన ప్రజల మనిషి అని, ఆపదలో ఉండి వచ్చిన వారికి ఆదుకొనేవారని తెలిపారు. ఇరిగినేని తిరుపత నాయుడు హయాం నుంచి రాజకీయంలో ఉంటూ అందరినీ కలుపుకొని పోయిన ఘనత తమ తండ్రికే దక్కుతుందన్నారు. మండలంలో అందరినీ కలుపుకుని తమ తండ్రి బాటలో పయనిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి , మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

'ఇనిమెర్ల'ను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి- పామూరు

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో ఇనిమెర్లను ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతానని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు తెలిపారు. పంచాయతీలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు పంచాయతీలోని ప్రతీ ఒక్కరికీ అందించినట్లు చెప్పారు. రూ.2.30 లక్షల నిధులతో పంచాయతీలో గోకులం షెడ్లు నిర్మించినట్లు చెప్పారు. ఉపాధి హామీ నిధులతో పశువులకు నీటి తొట్లు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. పంచాయతీలో అర్ధాంతరంగా నిలిచి పోయిన సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు ఎన్నికల హామీలో భాగంగా ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాల మేరకు రూ.50 వేలు సొంత నిధులతో ఎస్‌సి,ఎస్‌టి కాలనీలలో బోర్లు వేయించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు.

శిథిలావస్థలో ప్రభుత్వ కార్యాలయ భవనాలు

ప్రజాశక్తి -పామూరు

మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయి. సుమారు రూ. 100 కోట్లు విలువైన ప్రభుత్వ భవనాలు, ఆస్తులు నిరుపయోగంగా మారాయి. పంచాయతీ రాజ్ భవనం, తహసిల్దార్ కార్యాలయ పాత భవనం, ఆర్ అండ్ బి స్థలం, గ్రంథాలయ స్థలం, పట్టణం లోని నడి బొడ్డులో ఉన్న వందల కోట్ల ఆస్తులు ప్రజలకు ఎలాంటి ఉపయోగ లేకుండా పోయింది. ప్రభుత్వం వీటిని సద్వినియోగం చేసుకోవడదం లేదు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వీటిపై దష్టి పెట్టి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పామూరు పట్టణం రోజు రోజుకు అభివద్ధి బాటలో పయనిస్తుంది. ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో భవనాలు,ఆర్ అండ్ బి స్థలం, గ్రంథాలయ స్థలం, అభివద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.పామూరు పట్టణంలో వేలాది మంది విద్యార్థులు ఉన్నారు. ఆట స్థలం కావాలని ప్రతిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్నారు. నేటికీ పరిష్కారం చూపలేదు. గతంలో డివి పార్క్ వల్ల చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగపడేంది. ఆ పార్కును పంచాయతీకి స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం దాన్ని గురించి పట్టించుకునే లేక పోవడంతో శిధిలావస్థకు చేరింది. ప్రార్కులేక ఆడుకొనేందుకు పిల్లలు ఇబ్బందది పడుతున్నారు. పాలకులు పార్కు అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

తహశీల్దారు కార్యాలయం

'వెలిగొండ' పూర్తేయ్యితేనే.. వలసల నివారణ

ప్రజాశక్తి -పామూరు

పశ్చిమ ప్రాంతం అభివద్ధి చెందాలంటే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలని, అప్పుడే వలసలను నివారించగలరు. పామూరు మండల రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం సకాలంలో వర్షాలు లేక వేసిన పంటలు పండక రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. పెట్టుబడులు పెరిగాయి, పంట గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారుల చేతిలో మోసపోయారు. పశ్చిమ ప్రాంతంలో వ్యవసాయం అభివద్ధి చెందాలన్నా, వలసలు నివారించాలన్నా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే శర్యణమని రైతులు, మేధావులు చెబుతున్నారు. మండలంలోని 25 పంచాయతీలో యువత ఉపాధి కోసం వలస బాట పట్టారు. వృద్ధులను ఇంటి వద్ద వదిలేసి యువత వలస బాట పట్టారు. జీవనోపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పూనే, ప్రాంతాలకు వెళ్లారు. ప్రభుత్వాలు మారిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని మరచిపోతున్నారు. వెలిగొండ ప్రాజెక్టు నీటిని ఈ తరం వారు చూడలేమని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. సాగు చేసేందుకు భూమి ఉన్నా, పంట పండించుటకు రైతు ఉన్నా సహకరించే ప్రభుత్వాలు కనుమరుగవుతున్నాయి. పంట వేసినప్పుడు నీటి కోసం, కరెంటు కోసం కష్టాలు తప్పడం లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం దురదృష్టకరం. ఎరువులు పురుగు మందులు ధరలకు హద్దు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వం స్పందించి రైతులు పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. వ్యవసాయానికి ప్రభుత్వం సహకరించి, వలసల నివారణ చర్యలు చేపట్టాలి.

ఏడాదిలోనే..
ఎక్కువ అభివృద్ధి

చెరుకూరు సతీష్, మురుగుమ్మి ఎంపిటిసి

ప్రజాశక్తి-పీసీపల్లి

తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి చేసి మండల ప్రజల మనసులను ఆకట్టుకున్న ప్రజానాయకుడు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అని మురుగుమ్మి ఎంపీటీసీ చెరుకూరు సతీష్ అన్నారు. చేసిన పనులు కూడా సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులలో పారదర్శకతతో వ్యవహరిస్తూ మొదటగా ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆ తర్వాత ఉమ్మడి సమస్యలైన తాగునీటి, సమస్యలు లాంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నారు. గ్రామాలలో, దళిత కాలనీలలో సిమెంట్ రోడ్లకు కూడా ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ విధంగా సంవత్సర కాలంలో అభివృద్ధి పనులు ఎక్కువగా చేశారు. పెద అలవలపాడు పంచాయతీలోని వెంగళాపురంలో సిమెంట్ రోడ్డు కావాలని, ప్రజలు కోరటంతో, వెంటనే స్పందించిన ఉగ్ర నరసింహారెడ్డి సిమెంట్ రోడ్డు పనులు మంజూరు చేసి పనులు కూడా త్వరగా చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ విధంగా ప్రజల అందరి మన్ననలు పొందారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంతో ఆయనకాయనే సాటి. గ్రామాలకు కార్యక్రమాల సందర్భంగా వచ్చినప్పుడు గ్రామ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరిన వెంటనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన

వెంటనే, ప్రాధాన్యత క్రమంలో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పీసీపల్లి పంచాయతీలోని కమ్మవారిపల్లి నుంచి పొలాల మధ్యలో గుండా కొత్తపల్లి పాతపల్లికి రోడ్డు గ్రామస్తులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. మండలంలో అనేక పంచాయతీలలో ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారం చేస్తున్నారు. మండలంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ముందుగా సిద్ధం చేసి, ప్రాధాన్యత క్రమంలో చేర్చి, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్నారు. పీసీ పల్లి మండలంలో అనేక సమస్యలను పరిష్కరించి తనదైన ముద్ర పిసిపల్లె మండలంలో వేసి, శాశ్వత అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారు.

'చింతపూడి' అభివృద్ధికి కృషి

జివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుంటిమడుగు శ్రీనివాసవర్మ

ప్రజాశక్తి-సిఎస్ పురం

సొంత ఊరిపై మమకారంతో, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తలంపుతో, పేద ప్రజలను ఆదుకోవాలనే ఆశయంతో జివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుంటిమడుగు శ్రీనివాసవర్మ తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని చింతపూడి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌వర్మ బెంగళూరులో వ్యాపారవేత్తగా ఉంటున్నారు. తన సొంత గ్రామమైన చింతపూడిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తలంపుతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో తన సొంత నిధులు వెచ్చించడంతోపాటు ప్రభుత్వం నుంచి కొన్ని నిధులు మంజూరు చేయించుకొని గ్రామాభి వృద్ధికి పాటుపడుతున్నారు. ఇటీవల కాలంలో చింతపూడి పంచాయతీలోని కోమటిగుంట్ల, సీనాగులవరం గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యం కోసం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డితో మాట్లాడి రూ.60 లక్షల జడ్పీ నిధులు మంజూరు చేయించారు. ఆయా గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యం కల్పించి ప్రజల ఇబ్బందులను తీర్చారు. అలాగే చింతపూడి పంచాయతీలోని ఎస్సీ కాలనీలో చాలా రోజుల నుంచి తాగునీటి కోసం కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వర్మ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన స్పందించి తన సొంత నిధులు వెచ్చించి కాలనీవాసులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. గత 20 ఏళ్లుగా పంచాయతీలోని సి నాగులవరం,

శ్రీనివాసవర్మ

చింతపూడిలో నిర్మించిన బస్ షెల్టర్

డ్రైనేజీ

కోమటికుంట్ల, చింతపూడి, కంభంపాడు గ్రామాల్లోని పాఠశాలలతో పాటు సమీప గ్రామాల్లోని పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిల్లు వంటి వాటిని ఉచితంగా పంపిణీ చేసి విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందించేవారు. అలాగే పేద విద్యార్థులను ఆదుకునే ఉద్దేశంతో సి నాగులవరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో జివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున 70 లక్షలకు పైగా తన సొంత నిధులు వెచ్చించి హాస్టల్ భవనాన్ని నిర్మించారు. అందులో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. తన తండ్రి జి వెంకటరామరాజు జ్ఞాపకార్థం పేద పిల్లలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే చింతపూడి, కోమటికుంట్ల గ్రామాల మధ్యలో జంక్షన్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం సొంత నిధులు వెచ్చించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేశారు. చింతపూడు గ్రామం పక్కనే వాగు ప్రవహిస్తుం డటం వల్ల వాగు ఉధృతంగా వచ్చినప్పుడు నీరు గ్రామంలోకి రావడంతో ప్రమాద విషయాన్ని గమనించిన ఆయన వెంటనే వాగుకు అడ్డంగా కట్ట ఏర్పాటు చేసి దానికి రివిట్మెంట్ చేసి వాగు గ్రామం మీదకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అలాగే గ్రామంలో కొన్నిచోట్ల తన సొంత నిధులతో సిసి రోడ్లు కూడా నిర్మించినట్లు ఆయన తెలిపారు. సి నాగులవరం హైస్కూల్ ప్రాంగణంలో నిర్మించిన హాస్టల్‌లో 75 మంది పిల్లలకు ఉచితంగా వసతి సౌకర్యం కల్పించడం పట్ల మండల ప్రజలు వర్మకు అభినందనలు తెలియజేశారు. అలాగే పామూరు నుంచి చింతపూడి, ఆర్కేపల్లి, కే అగ్రహారం మీదుగా మండల కేంద్రమైన సిఎస్ పురానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, దీని ద్వారా ఆయా గ్రామాల పిల్లలు పాఠశాలలకు వెళ్లి చదువుకోవడానికి అనుకూలంగా ఉంటుందని కోరారు. చింతపూడి పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ల సరోజినమ్మ, వసంతరాజులు వైసిపిలో ఉండగా వారిని ప్రోత్సహించి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వైపు మొగ్గుచూపి టిడిపి పార్టీలో చేర్పించినట్లు ఆయన తెలిపారు.

హృదయపూర్వక శుభాకాంక్షలు
అందరినీ ఆత్మీయతతో పలకరిస్తూ.. కార్యకర్తలను ప్రోత్సహిస్తూ..
అందరిలో ఒకరిగా..కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తూ శాసన సభ్యులుగా
డా॥శ్రీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఏడాదిపాలన పూర్తిచేసుకొని రెండవ వసంతంలో కొనసాగుతున్న
శుభ సందర్భంగా ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు
చిలకల వెంకట కృష్ణారెడ్డి.
వెలిగండ్ల మండల టిడిపి సీనియర్ నాయకులు
రావి శ్రీనివాసులు.
వెలిగండ్ల మండల టిడిపి సీనియర్ నాయకులు
బొబ్బా రమణారెడ్డి
వెలిగండ్ల మండల తెలుగు యువత అధ్యక్షులు
కర్నాటి భాస్కర్ రెడ్డి
వెలిగండ్ల మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు
కేసరీ రమణారెడ్డి
వెలిగండ్ల మండల తెలుగు రైతు అధ్యక్షులు
మీనగ కాశయ్య
వెలిగండ్ల మండల క్లస్టర్ ఇంచార్జ్
మోటాటి వెంకటసుబ్బారెడ్డి
వెలిగండ్ల మండల టిడిపి ఉపాధ్యక్షులు
గోనా వెంకటయ్య
వెలిగండ్ల మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు
షేక్. మజహర్
వెలిగండ్ల మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు
కటుకూరి ఖాజా సైరుద్దీన్
వెలిగండ్ల మండల ఐ టి డి పి అధ్యక్షులు
కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి
టిడిపి మండల పార్టీ అధ్యక్షులు
వెలిగండ్ల

ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో.. మారిన 'పీసీ పల్లి' రూపురేఖలు

ప్రజాశక్తి-పీసీపల్లి

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో మండల కేంద్రమైన పీసీపల్లి రూపు రేఖలు మారాయి. గతంలో పీసీ పల్లి మండల కేంద్రానికి వెళ్లాలంటే, వరి మాగాణిలో నడిచినట్లు ఒక రోడ్డు, నీటి కుంటలో నడిచినట్టు మరో రోడ్డు ఉండేవి. అయితే మండల కేంద్రం ఏర్పాటు చేసినప్పటి నుంచి గత 40 సంవత్సరాలుగా ఇలాంటి ఇబ్బందులు పీసీ పల్లి మండల ప్రజలు పడుతూనే ఉన్నారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో చిత్తడిని తలపించే విధంగా ఉండేది. ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత మొదట్లో పీసీ పల్లి మండల జనరల్ బాడీ సమావేశానికి వచ్చినప్పుడు వాహనంలో కిలోమీటర్ దూరం ప్రయాణానికి 15

పీసీపల్లిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు

నిమిషాలు పట్టింది. స్వయంగా ఇబ్బందులకు గురైన ఉగ్ర నరసింహారెడ్డి పీసీ పల్లిలో బ్యాంకు సెంటర్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం మీదుగా, వెళ్లే ఒక రోడ్డు మరియు పెదయిర్లపాడు రోడ్డు నుంచి పాల కేంద్రం మీదగా వెళ్లే మరో రోడ్డుకు, ఇతర రోడ్ల కోసం రూ.1.90 లక్షలు మంజూరు చేశారు .మండలం మొత్తం మీద 22 రోడ్లు సుమారు రూ.6 కోట్లతో పనులు చేయించారు. పల్లె పండగ కార్యక్రమం పేరుతో సిమెంట్ రోడ్లను పీసీ పల్లి, తలకొండపాడు, గుంటుపల్లి, మురుగుమ్మి, లక్ష్మక్కపల్లిలో ప్రారంభించారు. మొదటి దశలో పీసీ పల్లి పంచాయతీలో కమ్మవారిపల్లి, దళిత కాలనీలకు తారు రోడ్లు, సిమెంట్ రోడ్లను వేశారు. ప్రధాన రోడ్ల నుంచి దళిత కాలనీలకు వెళ్లే రోడ్లు, బుడ్డారెడ్డిపల్లి, నేరేడుపల్లి పెదఇర్లపాడు, లక్ష్మక్కపల్లెలకు దళితపేటల్లోకి నిర్మాణాలు చేపట్టారు. అంతర్గత రోడ్లకు కూడా నిధులు మంజూరు చేశారు. మండలం మొత్తం మీద నిధులు కేటాయించి రోడ్లను ఏర్పాటు చేశారు. మండల కేంద్రం వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించారు. ఈ విధంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మండలంలోని కొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, దళితవాడలకు సిమెంట్ రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కంది కొనుగోలు కేంద్రంతో రైతుకు ఆదాయం

ప్రజాశక్తి-పీసీపల్లి

పీసీ పల్లిలో ఉగ్ర చొరవతో ప్రభుత్వం ద్వారా కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీని వల్ల పీసీ పల్లి మండలంలో రైతులకు వేలల్లో ఆదాయం లభిస్తోంది. క్వింటాకు 1000 నుంచి 1500 మేర ఆదాయం దక్కింది. దీంతో తాను రైతు పక్షపాతి అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిరూపించుకున్నారు. పీసీ పల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీని ఏర్పాటుకు ముందు కందులు 6,000 నుంచి 6,500 వరకు దళారులు కొనేవారు. వీటికి తోడు 50 కిలోల బస్తాకు మూడు కేజీలు చొప్పున తరుగు పేరుతో, 'తారం' పేరుతో రకరకాల పేర్లతో తగ్గించేవారు. ఆ తర్వాత డబ్బులు కూడా వాళ్ల ఇష్టం వచ్చినపుడు ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో దళారులకు నష్టం వచ్చిందనే పేరుతో కొంతమేర డబ్బుల్లో కోత పెట్టేవారు. డబ్బుల కోసం నెలల తరబడి దళారులు ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రభుత్వం క్వింటాలకు రూ.7,550 రూపాయల చొప్పున ధర ప్రకటించింది. రైతులు తమ వద్ద ఉన్న కందులను అమ్ముకోవచ్చని తెలపడంతో పిసి పల్లిలో పిఎసిఎస్ వారు మొదట కంది కొనుగోలు కేంద్రాన్ని పిసిపల్లిలో ఏర్పాటు చేశారు. ఆ తర్వాత రైతులు వద్ద నుంచి వచ్చే ధాన్యాన్ని నిల్వ చేసేందుకు సరైన

ఉగ్ర చొరవతో 'కందుల కొనుగోలు కేంద్రం'

సదుపాయాలు లేకపోవడంతో, పెద అలవల పాడు సచివాలయం ప్రాంతానికి తరలించారు. మండల మొత్తం మీద సుమారు 1000 మంది రైతులు ఈ కొనుగోలు కేంద్రం ద్వారా కందులు అమ్మారు. ఒక్కో రైతు క్వింటాకు 6 కిలోల ధాన్యాన్ని అదనంగా దళారులకు ఇవ్వాలి. ఈ విధంగా చూసుకున్నప్పుడు రైతు సగటున క్వింటాకు 2000 రూపాయల మేర దళారుల వద్ద నష్టపోయేవాడు. కంది కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మడం ద్వారా ఆ రూ.2000 మిగులు తుంది. ఈ విధంగా మండలం మొత్తం మీద రైతులకు మూడు కోట్ల రూపాయల వరకు ఆదాయం ఉంది. గతంలో ప్రభుత్వం ధర ప్రకటించినప్పటికీ ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయనప్పుడు దళారులు ఇష్టా రాజ్యంగా ఉండేది. కానీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చొరవ చూపడం వల్ల పీసీ పల్లి మండల రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర కృషి

ప్రజాశక్తి-పీసీపల్లి

ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నా రు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు దాతల ద్వారా, తను సొంతంగా కూడా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కొంత ఆర్థిక సహకారం అందించి, మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తున్నారు. తన వద్దకు పనుల కోసం వచ్చే దాతల ద్వారా కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పీసీ పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గతం లో ఏ శాసనసభ్యుడు కూడా పాఠశాల అభివృ ద్ధికి వ్యక్తిగతంగా కృషి చేసిన పరిస్థితి లేదు. గతంలో నాడు నేడు పేరుతో కొన్ని పాఠశాలల కు రూపు రేఖలు మార్చినప్పటికీ, లక్ష్మక్కపల్లి పెదయిర్లపాడు దళిత కాలనీ లాంటి మారు మూల ప్రాంతాల్లోని పాఠశాలకు కనీసం నిధులు కూడా కేటాయించని పరిస్థితి ఉంది. లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల కూలటానికి సిద్ధంగా ఉంది. పెదఇర్లపాడు దళిత కాలనీలో ఉన్న పాఠశాలలోకి ఎలుగుబంట్లు, పాములు నిత్యం సంచరిస్తుంటాయి. కానీ డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి శాసనసభ్యులు అయిన తర్వాత మొట్ట మొదటిసారిగా ఆయన దృష్టి ప్రభుత్వ పాఠశాల మీద పడింది. మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీకి కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారి ద్వారా మూడు లక్షల రూపాయల విలువచేసే ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వీరి ద్వారా మరో 30 బెంచీలను కూడా ఇప్పించారు. ఉగ్ర చొరవతో మాజీ ఎంపీటీసీ వేమూరి సుబ్బా రావు, కేజీబీవీకి ఐదు లీటర్ల గ్రైండర్‌ను అందజే శారు. జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్‌బాబు ద్వారా ఇన్వర్టర్‌ను కూడా అంద జేశారు. ఇంటర్మీడియట్ తరగతుల కోసం గదులు కోసం కోటి 20 లక్షలతో తరగతి గదులు ఆరు, రూ.25 లక్షలతో గ్రంథాలయం రూ.15 లక్షలతో కంప్యూటర్ గదికి నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిం చారు. పెద అలవలపాడులో జడ్పీ హైస్కూల్‌కు మూడు తరగతి గదులను, పిసిపల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు ఒక తరగతి గదికి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టారు. అదేవిధంగా నేరేడుపల్లి జడ్పీ హైస్కూల్లోని నేల ఎత్తు పల్లాలుగా ఉండటంతో ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి హై స్కూల్ విద్యార్థులు తమ సమస్యను తీసుకు వచ్చారు. స్పందించిన శాసనసభ్యులు ప్రభుత్వ నిధులతో నేలను చదును చేయించారు.

కెజిబివిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తున్న ఉగ్ర (ఫైల్)

అడవిలోపల్లి ప్రాథమిక పాఠశాలకు, లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.12 లక్షల నిధులతో నాలుగు మరుగుదొడ్లు ఏర్పాటు చేయించారు. అడవిలోపల్లి బడికి బోరు మోటర్‌కు నిధులు మంజూరు చేయించారు. వీటితోపాటు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర స్వయంగా కస్తూర్బా స్కూలుకు 50 ట్యూబ్ లైట్లు, 30 ఫ్యాన్లు, పీసీపల్లి జడ్పీ హైస్కూల్‌కు 15 ఫ్యాన్లు, 20 ట్యూబులు, నేరేడుపల్లి హైస్కూల్‌కు 15 ఫ్యాన్లు, 20 ట్యూబ్ లైట్లు, పెదయిర్లపాడు హైస్కూల్‌కు 16 ఫ్యాన్లు, 20 ట్యూబ్ లైట్లు అందజేశారు. గుంటుపల్లి ప్రాథమిక పాఠశాలకు 10 ఫ్యాన్లు ఐదు ట్యూబ్ లైట్లు అందజేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రతిభ పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. చదువుకున్న వ్యక్తిగా, డాక్టర్‌గా చదువు ప్రాధాన్యత తెలిసిన వ్యక్తిగా దేశాభివృద్ధి, చదువు ప్రధానంగా బాలికల చదువు కీలకమని గమనించిన, గుర్తించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేశారు.

అభివృద్ధికి నోచుకోని పిఆర్ అతిథి గృహం

అభివృద్ధి గురించి పట్టించుకోని అధికారులు - చెదలుపట్టి పాడైపోతున్న విలువైన వస్తువులు

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

మండలంలో ఉన్న ఏకైక అతిథి గృహం పంచాయతీ రాజ్ అతిథి గృహం. 1999లో అప్పటి ఎమ్మెల్యే ముక్కు కాశిరెడ్డి పాలనా కాలం లో ఎంపీడీవో కార్యాలయం వెనుకవైపు పంచా యతీరాజ్ అతిథి గృహం నిర్మించారు. ఈ అతిథి గృహం నిర్వహణకు ఓ వ్యక్తిని నియమిం చారు. అప్పట్లో ప్రభుత్వ అధికారి ఎవరు వచ్చినా ఈ అతిథి గృహాన్ని వినియోగించుకునే వారు. రాజకీయ పార్టీల వారు కూడా ఈ అతిథి గృహంలోనే తమ సమావేశాలు ఏర్పాటు చేసు కునేవారు. అయితే అతిథి గృహం నిర్వహిస్తున్న వ్యక్తి మృతి చెందడం, అధికారులు అతిథి గృహం నిర్వహణకు మరొక వ్యక్తిని ఏర్పాటు చేయకపోవ డంతో నిర్వహణ కొరవడి అతిథి గృహం నిరుప యోగంగా మారిపోయింది. దీంతో ఈ అతిథి గృహం నిర్వహణ గురించి అధి కారులు పట్టిం

పంచాయతీ రాజ్ అతిథి గృహం

చుకోకపోవడంతో అతిథి గృహం శిథిలావస్థకు చేరింది. పరిసరాలలో చెట్లు పెరిగాయి. అతిథి గృహం లోపల ఉన్న మంచాలు, డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు తదితర విలువైన వస్తువులు, కిటికీలు, తలుపులు చెదలు పట్టి పాడైపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఈ అతిథి గృహాన్ని వినియోగం లోకి తీసుకురా వడం వల్ల ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడు తున్నారు.

కనిగిరి అభివృద్ధికి కొత్త దిశ

- రూ.33 కోట్లతో తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణం
- రూ.1.30 కోట్లతో ఆదర్శ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం
- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కృషితో మారుతున్న కనిగిరి రూపురేఖలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ ప్రజల నిత్యజీవనంలో ఒక పెద్ద సమస్య రవాణా సౌకర్యాల లోపం. చెదిరిపోయిన రోడ్లు, నిలిచిపోయిన పనులు, వర్షాకాలంలో కష్టాలు, ఇవన్నీ ప్రజల ఆందోళనగా మారాయి. అయితే ఈ సమస్యలన్నింటికీ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చెక్ పెట్టారు. ఆయన ప్రత్యేక చొరవతో, సమగ్ర ప్రణాళికతో

కనిగిరి రూపురేఖల్ని మార్చేస్తున్న రోడ్ల నిర్మాణం

రోడ్ల నిర్మాణం చేపట్టి కనిగిరిని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు.

33 కోట్లతో మెరుగైన రోడ్ల నిర్మాణం

ఆరు మండలాల పరిధిలో మొత్తం రూ.33 కోట్ల వ్యయంతో సిమెంట్, తారు రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. దీని ఫలితంగా, గతంలో దుమ్ముతో నిండిన మార్గాలు ఇప్పుడు సాఫీగా ప్రయాణించే రహదారులుగా మారాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభమైంది.

శంఖవరం రోడ్డుకు కొత్త వెలుగు

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం రోడ్డును రూ.1.30 కోట్లతో తారు రోడ్డుగా మార్చి, ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే వందలాది ప్రజలకు సౌకర్యం కల్పించారు.

ఓవి రోడ్డుకు ఊపిరి

ఏళ్ల తరబడి నిలిచిపోయిన ఓవి రోడ్డు పనులు

ఆదర్శ పాఠశాల రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి ఆనంతో ఎమ్మెల్యే ఉగ్ర

కూడా ఎమ్మెల్యే అసెంబ్లీలో చర్చించి తిరిగి ప్రారంభించేలా చేశారు. వేగవంతమైన పనులతో ఆ రహదారి మరోసారి జీవం పొందింది.

ఆదర్శ పాఠశాల రోడ్డుకు మోక్షం

ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే, పదవీ ప్రమాణ స్వీకారం చేయకముందే గార్లపేట రోడ్డులో గల ఆదర్శ పాఠశాలకు వెళ్లే రహదారి దయనీయ పరిస్థితి గమనించిన ఉగ్ర యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేయించారు. తరువాత రూ.1.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించారు. ఇది ఆయన ప్రజాప్రతినిధిగా చూపిన నిజమైన నిబద్ధతకు నిదర్శనం.

రహదారుల రూపంలో కనిగిరి కొత్తగీత

- కొంగలేటి సూర్యనారాయణరెడ్డి, కనిగిరి టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి

ఈ కొత్త రహదారులతో కనిగిరి రూపురేఖలు పూర్తిగా మారాయి. ప్రయాణం సులభతరం అవ్వడం తో ప్రజల రోజువారీ జీవితంలో సౌలభ్యం పెరిగింది. ఈ కృషితో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజల మన్ననలు పొందుతూ, అభివృద్ధి అంటే ఏమిటో రోడ్ల రూపంలో చూపిస్తున్నారు .

గ్రామాల అభివద్ధి లక్ష్యంగా రోడ్ల నిర్మాణం

ఆదర్శ పాఠశాల వరకు చేపట్టిన సిసి రోడ్డు

అట్లా మల్లిఖార్జునరెడ్డి, చీర్లదిన్నె గ్రామ టిడిపి అధ్యక్షులు, కనిగిరి మండలం

గ్రామాల అభివృద్ధి కోసం కనిగిరి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపడేలా రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించి అధిక నిధులు మంజూరు చేయిస్తున్నారు. రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధి మెరుగుపడే అవకాశం ఉంది.

అభివృద్ధిలో ఆదర్శప్రాయుడు 'ఉగ్ర'

(మొదటిపేజీ తరువాయి)

నడుం బిగించారు. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. కరువు ప్రాంత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సిఎం చంద్రబాబు దృష్టికి సమస్యలు తీసుకుపోవడం, నిధులు రాబట్టడం వంటి అంశాలపై దృష్టి సారించారు. కరువు ప్రాంతంలో సాగునీరు, తాగునీరు సమస్యకు పరిష్కారం చూపాలనే కృత నిశ్చయంలో ఉన్నారు. ఏడాదిలోనే ఎన్నో సమస్యలపై ఫోకస్ పెట్టారు. అనేక సమస్యలూ పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. వెలిగొండ జలాలు కనిగిరి నియోజకవర్గానికి తీసుకురావాల్సిన కర్తవ్యం ఆయన్ను వెంటాడుతోంది. ప్రధానంగా జాతీయ రహదారులు, రైల్వే లైన్లలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించడంలో అహర్నిశలూ శ్రమించారు. ఇంకా కొంత మంది రైతులకు నష్టపరిహారం రావాల్సి ఉంది. వారికి పరిహారం కోసం ప్రయత్నిస్తున్నారు. కనిగిరి పట్టణంలో వైద్యశాలను ఆయన దత్తతు తీసుకున్నారనే చెప్పొచ్చు. వైద్యం లేక కునారిల్లుతోన్న ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని హంగులతో తీర్చిదిద్దారు. అక్కడే అన్ని వైద్యసేవలతో పాటు ఆపరేషన్లు చేసేలా అభివృద్ధి చేశారు. ఆయన కూడా ఓ వైద్యుడు కావడంతోనే ఇది సాధ్యమైంది. పేదలకు వరమైంది. కనిగిరికి రైతుబజార్‌ను మంజూరు చేయించారు. గొర్రెల కాపరులకు అన్ని సౌకర్యాలతో కూడిన గొర్రెల మండిని తిరిగి ప్రారంభించారు. కందుకూరు-కంభం ప్రధాన రహదారిలో కనిగిరి నుంచీ వేములపాడు వరకూ రహదారి విస్తరణ పనులు మొదలు పెట్టించారు. ఉపాధి లేక వలసలు పోతున్న వారికి ఊతం ఇచ్చేలా పీసీపల్లి మండలంలో బయో ఇంధనం ప్లాంటు మంజూరు చేయించారు. దానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే.. ట్రిపుల్ ఐటీ కాలేజీని కనిగిరి సమీపంలోని బల్లుపల్లి వద్ద ఏర్పాటు చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పామూరు మండలానికి రూ.5 కోట్లతో సిమెంటు రోడ్లు ఇచ్చారు. వెలిగండ్ల మండలంలో పదేళ్ల క్రితం అంటే తాను మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచాక చేపట్టిన గన్నవరం బ్రిడ్జీని ఇప్పుడు పూర్తి చేసి ప్రారంభించారు. మూడు, నాలుగు గ్రామాలకు రాకపోకలకు వీలు కల్పించారు. నియోజకవర్గంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కనిగిరి, పామూరులో ప్రధాన రహదారి విస్తరణకు చర్యలు చేపట్టారు. భూములపైనా దృష్టి సారించారు. ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకునేలా దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. నిధులు రాబట్టేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. రాజకీయాల్లో తొలి నుంచీ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు స్నేహితుడుగానూ, సన్నిహితుడిగానూ ఉన్న ఉగ్ర ఇప్పుడు పార్టీలో ముఖ్యనేతలు అందరితోనూ సఖ్యతగానూ, సమన్వయంతో పనిచేసే నేతగా పేరు తెచ్చుకున్నారు.

కనిగిరి అభివృద్ధే లక్ష్యం

- పదవీ కాంక్ష లేదు..
- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ సహకారంతో కనిగిరి అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఎన్నికైన తొలి ఏడాది విద్య, వైద్య రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఆయా రంగాలను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఫలితంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్, వసతి గృహాలు, పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, జూనియర్ , డిగ్రీ కళాశాలల విద్యార్థులకు మౌలిక వసతులు సమకూరేల నిధులను సాధించి రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించక ముందే ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేలా పాఠశాలకు వెళ్లే రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. తదుపరి బాధ్యతలు స్వీకరించిన వెంటనే సిసి రోడ్డును వేయించి వారి కష్టాలను తీర్చడం జరిగిందని తెలిపారు. అదనపు తరగతి గదులు, మౌలిక వసతులు కల్పించామన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకముందే తన సొంత నిధులు దాతల సహకారంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో ఎన్నో ఏళ్లుగా సిజేరియన్ జరగక పేదలు ఇబ్బందులు పడ్డారని గమనించిన తాను రాష్ట్రంలో తొలిసారిగా కంగారు మదర్ కేర్ యూనిట్‌ను ఏర్పాటుచేసి తల్లీబిడ్డల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. సొంత నిధులతో పాటు దాతల సహకారంతో ప్రభుత్వ వైద్యశాలను సుందరంగా తీర్చిదిద్ది కార్పొరేట్ వైద్య సేవలు పేదలకు అందేలా చేయడం జరిగిందన్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపడితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, దృష్టి పెట్టి రోడ్లను భారీ స్థాయిలో నిర్మించడం జరిగింద న్నారు. దీంతో పాటు ఆర్టీసీకి నూతన బస్సులను మంజూరు చేయించామ న్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో గోకులాలను నిర్మించి పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలి పారు. ఎన్‌డిబిఎం పథకం కొన్ని నియోజకవర్గాలలో నిలిచిపోగా ప్రత్యేక దృష్టి సారించి కనిగిరి నియోజకవర్గం లో మాత్రమే పనులు జరిగేలా చేయడం జరిగిందని, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఓవి రోడ్డు పనులు చకచకా జరుగుతున్నాయ న్నారు. ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన బైపాస్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు నిలిచిపోగా ప్రత్యేక చొరవ చూపడం జరిగిందని, నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఇప్పించటం అడ్డంకులు తొలగించడంలో ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఫలితంగా రైల్వే లైన్, స్టేషన్ పనులు వేగవంతంగా సాగుతున్నా యన్నారు. కనిగిరి ప్రాంతంలో వలసలు ఎక్కువగా ఉంటాయని ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్తుంటారని దీని నివారణ కోసం ప్రభుత్వం అధిష్టానం వద్ద పట్టు బట్టి రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ను పిసిపల్లి మండలంలో ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. తొలుత 20 టీబి సామర్థ్యం ఉన్న ప్లాంట్‌ను ఏర్పాటు చేయుటకు మంజూరు కాగా ప్రస్తుతం 100 టీబీకి సామర్థ్యాన్ని పెంచే విధంగా ఆమోదం వచ్చిందన్నారు. త్రిబుల్ ఐటీ కళాశాలను కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి హామీ తీసుకోవడం జరిగిందని, భూ సేకరణ చేయడం జరిగిందని త్వరలో భూమి పూజ, నిర్మాణ పనులు జరుగుతాయన్నారు. త్రిబుల్ ఐటీ కళాశాల ఏర్పడటం వల్ల విద్యా హబ్ గా కనిగిరి మారనుందని దీంతో ఈ ప్రాంత వెనుకబాటుతనం పోయే అవకాశం మనకు వస్తుందన్నారు. ఇంటింటికి కొళాయి ద్వారా సురక్షిత జలాలను ప్రజలకు అందించి ఫ్లోరిన్ నుంచి విముక్తి కలిగించి ఆరోగ్యంగా జీవించేలా తగిన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి దోహదపడే వెలిగొండ ప్రాజెక్టును తాను మంత్రులతో కలిసి పలుమార్లు సందర్శించడం జరిగిందని, త్వరితగతిన పూర్తిచేసేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్, ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్లను వేగవంతంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు ఈ రోడ్ల నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా పరిష్కరించడం జరిగిందని, లేకుంటే నిర్మాణాలు నత్తనడకన నడిచేవన్నారు. రైల్వే లైన్, గ్రీన్ ఫీల్డ్ హైవే, హైవే రోడ్ల నిర్మాణంతో కనిగిరి రూపురేఖలు మారి సుందరంగా తయారవుతుందన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్ర మైన భైరవకోనను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. పర్యాటక కేంద్రంగా భైరవకోన కేంద్ర బిందువుగా మారిందన్నారు. ఏడాది పాలనలో తాను ఇచ్చిన హామీలను అత్యధిక శాతం అమలు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన హామీలను కూడా త్వరితగతిన నెరవేర్చేందుకు పాటుపడడం జరుగుతుందన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతం తన జన్మభూమి అని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు పదవులను త్యాగం చేసేందుకు కూడా తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.

మండలంలో తెలుగుదేశం అభివృద్ధికి కృషి

టిడిపి మండల అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనకు రాజకీయ గురువు అని వెలిగండ్ల మండలం మరపగుంట్ల గ్రామానికి చెందిన కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి తెలిపారు. భూపాల్ రెడ్డిని టిడిపి మండల అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఇంద్ర భూపాల్ రెడ్డి ప్రజాశక్తిలో మాట్లాడారు. 2009లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను ఉగ్రకు దగ్గర అయినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఉగ్ర అనుంగా శిష్యుడిగా నమ్మిన బంటుగా ఉంటూ వస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో తనను వెలిగండ్ల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఆ తర్వాత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగవటంతో ఉగ్ర నరసింహారెడ్డి పార్టీకి రాజీనామా చేసి స్వతంత్రంగా ఉంటూ కనిగిరి నియోజకవర్గంలో ఉగ్ర సేనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పుడు తాను వెలిగండ్ల మండల ఉగ్రసేన అధ్యక్షుడిగా పనిచేసినట్లు ఇంద్ర భూపాల్ రెడ్డి తెలిపారు. 2019లో టిడిపి ఉగ్ర నరసింహారెడ్డికి కనిగిరి ఎమ్మెల్యే సీటు ఇచ్చినప్పుడు ఆయన వెంట నడిచి ఆయన గెలుపు కోసం అహర్నిశలు కషి చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కనిగిరి నియోజకవర్గ టిడిపి రైతు అధ్యక్షుడిగా ఉగ్ర నరసింహారెడ్డి నియమించినట్లు తెలిపారు. ఇప్పుడు తనపై నమ్మకం ఉంచి.. టిడిపి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. తాను రాజకీయంగా ఎదగటానికి ఉగ్ర అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. జీవితాంతం తాను ఉగ్రకు రుణపడి ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని పంచాయతీలో పార్టీ విజయానికి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సమన్వయంతో ముందుకెళ్లి పార్టీ జెండాను ఎగరవేస్తామని ఆయన తెలిపారు. మండలంలో ఈ పాటికే చేపట్టిన అభివద్ధి పనులే కాకుండా మరిన్ని నిధులతో మండలాన్ని అభివద్ధి చేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని ఇంద్రభూపాల్‌రెడ్డి తెలిపారు.

మాటల మనిషి కాదు..

చేతల మనిషి ఎమ్మెల్యే 'ఉగ్ర'

- రూ. 8 కోట్లతో అభివృద్ధి పనులు
- డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి

ప్రజాశక్తి- వెలిగండ్ల

పట్టుదలకు ప్రతీక... అభివద్ధికి ప్రదాత... ఆయన వీక్షణం ప్రగతి.. ఆయన ఆలోచన సుగతి. అందుకే ఆయన అణువణువు ప్రజలకే అంకితం.కనిగిరి నియోజకవర్గ సర్వతో ముఖాభివద్ధి ఆయన ఆశయం.. ఆచరణం.. ఆయనే కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి తెలిపారు. డాక్టర్ ఉగ్ర ప్రజాసేవలో పునీతమై ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజా సేవకు అంకితం అయ్యారని తెలిపారు. అందుకే ఆయనను ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో మాటల మనిషి కాదు –చేతల మనిషి అని అంటుంటారని తెలిపారు. కనిగిరిని మునుపెన్నడూ ఎవరూ చేయని అభివృద్ధిని చేసి కనిగిరి రూపురేఖలనే మార్చిన ఏకైక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అని తెలిపారు. ఒకటి కాదు, రెండు కాదు వందల కోట్లతో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సమాన ప్రాతినిధ్యం ఇచ్చి అభివద్ధి కోసం తపన పడే ఎమ్మెల్యే అని కొనియాడారు. వెలిగండ్ల మండలానికి ఇటు రాజకీయంగా,అభివద్ధి పరంగా జిల్లాలోనే ఓ ప్రత్యేక గుర్తింపు ను తెచ్చాడన్నారు. వెలిగండ్ల మండలానికి వివిధ అభివద్ధి పనుల కోసం ఆరు కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. దాదాపు 12 ఏళ్లుగా కుంటుపడి ఉన్న గన్నవరం బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.20 కోట్లు నిధులు మంజూరు చేయించి అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయించి.. ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మేలు చేసినట్లు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మండల కేంద్రమైన వెలిగండ్లలో రూ.65 లక్షలు, మొగళ్ళూరుకు రూ.25 లక్షలు, బల్లవరం ఎస్సీ కాలనీలో రూ.27 లక్షలు, పి.రాళ్లపల్లిలో రూ.50 లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. మోటుపల్లి తారు రోడ్డు నుంచి ఎస్‌సి కాలనీ వరకు రూ. 45 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. పందువ గ్రామంలో రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. చోడవరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి రూ.11 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం గోకులం షెడ్ల నిర్మాణానికి పెద్ద పీట వేసి మండలానికి 42 షెడ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. రూ. 96 లక్షల నిధులతో షెడ్లను నిర్మించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నాగిరెడ్డిపల్లి వైద్యశాల ఆధునీకరణ కోసం దాతల సహకారంతో మెరుగైన వసతులు కల్పించి గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షం వస్తే వాగు దాట లేని పరిస్థితి చాలా సంవత్సరాల నుంచి గోకులం గ్రామానికి ఉండేది. దీంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు జిల్లా పరిషత్ నిధులతో గోకులం గ్రామంలో వాగుకు పైపు కల్వర్టు కోసం పదిహేను లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి నిర్మించినట్లు తెలిపారు. రెండు కోట్ల 50 లక్షలతో కస్తూరిబా పాఠశాలకు అదనపు గదులు నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అనేక మంది ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. వెలిగండ్ల మండలంపై ప్రత్యేక శ్రద్ధతో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డిసిఎంఎస్ పదవులు ఇప్పించి జిల్లాలోనే కనిగిరి ప్రాంతానికి ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచినట్లు తెలిపారు. తనకు నామినేటెడ్ పదవి ఇప్పించి ఓ ప్రత్యేక గౌరవాన్ని కల్పించిన గొప్ప వ్యక్తి ఉగ్ర నరసింహారెడ్డి అని ఈ సందర్భంగా శ్యామల కాశిరెడ్డి తెలిపారు.

మోటుపల్లి ఎస్‌సి కాలనీకి నిర్మించిన తారు రోడ్డు

మొగళ్లూరు ముస్లిం కాలనీలో నిర్మించిన సిమెంటు రోడ్డు

జీవాల పెంపకందారుల అభివృద్ధికి

'గొర్రెల మండి'తో వెలుగు

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చొరవతో ప్రారంభం -భవిష్యత్తులో మాంసం పరిశ్రమ ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ

ప్రజాశక్తి-కనిగిరి

పలు సంవత్సరాల నిర్లక్ష్యం తర్వాత గొర్రెల పెంపకం దారుల జీవనోపాధి కేంద్రం మైన కనిగిరి గొర్రెల మండి మళ్లీ ప్రారంభమైంది. నాడు శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నిర్మించిన గొర్రెల మండి తర్వాతి కాలంలో నిర్లక్ష్యానికి గురైంది. డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఈ కేంద్రానికి కొత్త జీవం పోశారు.గొర్రెల పెంపకం దారుల జీవనోపాధికి కీలక కేంద్రంగా నిలిచే ఈ మండి అనేక సంవత్సరాలపాటు విస్మరణకు లోనయ్యింది.

గొర్రెల మండిని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి గొర్రెల మండి స్థానిక రైతుల ఆశ, పెంపకం దారుల ఆర్థిక భరోసా మరియు గ్రామీణ అభివద్ధికి సంకేతంగా మారింది. జిల్లా ప్రాంతంలో రైతులు, వ్యాపారులు, మరియు స్థానిక యువత ఈ కేంద్రాన్ని మరింత అభివద్ధి పరచడానికి ముందుకు వచ్చేలా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక కషి చేస్తున్నారు. ఎమ్మెల్యే కషి పట్ల గొర్రెల పెంపకం దారులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే కృషి మరువలేనిది

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గొర్రెల మండి నిరుపయోగంగా ఉండి పోయింది. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో తిరిగి ప్రారంభమైంది. గొర్రెల పెంపకం దారుల అభ్యున్నతికి ఎమ్మెల్యే కషి మరువలేనిది. ఎమ్మెల్యే సహకారంతో గొర్రెల మండి సేవలను గొర్రెల పెంపకం దారుల దరి చేర్చేందుకు కషి చేస్తాను.

- తోడేటి గోపి, జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు

గొర్రెల పెంపకందారుల అభివృద్ధికి దోహదం

గొర్రెల పెంపకం దారుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవ చూపారు. తిరిగి ప్రారంభమయ్యేలా చేశారు. దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా విక్రయాలు జరిపి లాభపడేలా అవకాశం కల్పించారు. గొర్రెల పెంపకందారుల అభివృద్ధికి ఈ మండి దోహదపడుతోంది.

- నంబుల కొండయ్య, జిల్లా గొర్రెల సహకార సంఘం డైరెక్టర్, కనిగిరి

కార్పొరేట్ వైద్యానికి కేరాఫ్

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి

రాష్ట్రంలోనే మొదటిసారిగా కంగారు మదర్ కేర్ విధానాన్ని తీసుకువచ్చి అసెంబ్లీ సాక్షిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు మన్ననలు పొందడం అది ఒక్క కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికే దక్కింది.

- రాష్ట్రంలోనే మొదటిసారిగా కంగారు మదర్ కేర్ యూనిట్
- తిరిగి ప్రారంభమైన శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యరంగంలో శుభవార్త. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంది. దీని వెనుక ఉన్న స్ఫూర్తిదాయక వ్యక్తి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి. తన సొంత నిధులతో పాటు, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆయన ఈ ఆసుపత్రిని సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో పేదలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ తరహా వైద్యసేవలు అందే పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి "మదర్ కేర్"

ఆసుపత్రిలో ప్రత్యేకంగా మదర్ కేర్ విధానం ప్రవేశపెట్టడం రాష్ట్రంలోనే మొదటి అడుగుగా నిలిచింది. తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. ఈ సదుపాయం తల్లిదండ్రులలో విశ్వాసాన్ని పెంచుతూ, కొత్త ఆశలు నింపుతోంది.

తిరిగి ప్రారంభమైన శస్త్రచికిత్సలు

ఏళ్ల తరబడి నిలిచిపోయిన శస్త్రచికిత్సలు ఇప్పుడు తిరిగి ప్రారంభమయ్యాయి. పేద కుటుంబాలు అప్పుల బారిన పడకుండా, అదే ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం పొందుతున్నారు.

ప్రజల్లో ఆనందం : ఇంతకాలం ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రులకే వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, ఇప్పుడు కార్పొరేట్ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో రావడం ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.

సమాజానికి ఆదర్శం : ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని

వైద్యశాలలో ఏర్పాటు చేసిన బేబీ కేర్ యూనిట్

మదర్ కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తీసుకున్న ఈ చొరవ, ఇతర ప్రాంతాల నాయకులకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఒక ఆసుపత్రి మాత్రమే కాదు. ప్రజలకు విశ్వాసం, భరోసా, ఆశ కలిగించే ఆరోగ్య కేంద్రంగా మారింది.

కార్పొరేట్ వైద్యం సంతోషకరం

సొంత నిధులు, దాతల సహకారంతో కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేసి పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను అందేలా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేసిన కృషి అభినందనీయం. ప్రజల నాడి తెలిసిన వైద్యుడిగా ఆయన చూపిన చొరవ కనిగిరి ప్రజలు మరువలేనిది.

- కొండ కష్ణారెడ్డి, టిడిపి కనిగిరి మండలం అధ్యక్షులు, కనిగిరి

ఎన్నో ఏళ్ల తర్వాత ప్రారంభమైన శస్త్ర చికిత్సలు

ఎన్నో ఏళ్లుగా కనిగిరి ప్రభుత్వ వైద్యశా లలో శస్త్ర చికిత్సలు నిలిచిపోయాయి. సీజేరియన్ చేయించుకోవడానికి పేదలు ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయించి అప్పులు పాలయ్యేవారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో మళ్ళీ శస్త్రచికిత్సలు ప్రారంభమయ్యాయి. పేదలకు ఖర్చు లేకుండా శస్త్రచికిత్సలు అవకాశం కలగడం సంతోషకరం.

- మాలపాటి ఓబుల్ రెడ్డి, టిడిపి మండల యూనిట్ ఇంచార్జ్, పునుగోడు

డాక్టర్ ఉగ్ర
అభివృద్ధి దృశ్యమాలిక
సమీకృత బాలికల వసతిగృహము

వృద్ధుల కళ్ళల్లో వెలుగులు నింపి..

పేదలకు ఆరోగ్యాన్ని పంచి..

నేత్ర వైద్య శిబిరంలో కళ్ళజోళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

నిరాటంకంగా కొనసాగుతున్న మెగా నేత్ర వైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు

24,231 మంది వృద్ధులకు నేత్ర శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి-కనిగిరి

మన కళ్లే మనకు ప్రపంచాన్ని చూపించే ద్వారం. ఆ వెలుగు లేకపోతే జీవితం ఎంత కష్టమో అనుభవించిన వారికే తెలుసు. ఇలాంటి వృద్ధుల జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపుతూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఒక విశేషమైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తున్నారు.

2009లో ప్రారంభమైన మహోన్నత యజ్ఞం

గుంటూరు శంకర నేత్రాలయం, జిల్లా అంధత్వ నివారణ సంస్థలతో కలిసి 2009లో ప్రారంభమైన ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాలు, ఇంతవరకు నిరంతరాయంగా కొనసాగుతున్న విశేష సేవా యజ్ఞంగా మారాయి. వైద్యశిబిరాల్లో కంటి పరీక్షల నుంచి ఆపరేషన్ల వరకు అన్నీ పూర్తిగా ఉచితంగానే అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత.

ఉచిత చికిత్స, సంపూర్ణ సదుపాయాలు

ప్రత్యేక వాహనాల్లో రోగులను ఆసుపత్రికి తరలించి, ఆపరేషన్ అనంతరం తిరిగి వారి స్వస్థలాలకు సురక్షితంగా చేర్చడం జరుగుతుంది. శస్త్రచికిత్సతో పాటు కళ్లజోళ్ళు, అవసరమైన మందులు కూడా పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయి. "వైద్యం అనేది కేవలం చికిత్స కాదు, ఒక జీవనదానం" అన్న నమ్మకంతో డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ఈ సేవను కొనసాగిస్తున్నారు.

వేలాది మందికి కొత్త వెలుగు

ఈ శిబిరాల ద్వారా ఇప్పటివరకు 24,231 మందికి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. కొత్త కంటి వెలుగును పొందిన వద్ధులు తమ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని అనుభవిస్తున్నారు. చాలా కుటుంబాల్లో మళ్లీ సంతోషం, చిరునవ్వులు వెలసాయి.

కీళ్ల మార్పిడి, రక్తదాన శిబిరాలు:

ఉచిత కంటి వైద్య శిబిరాలతో పాటు మోకాళ్ళ కీళ్ల మార్పిడి, హెపటైటిస్ సి, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ పేదలకు వైద్య సేవలను ఉచితంగా దరి చేర్చుతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సంపాదించుకున్నారు. ప్రజాప్రాతినిధ్యం అంటే కేవలం అభివృద్ధి పనులు చేయడమే కాదు, ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపడం కూడా అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నిరూపించారు. ఆ రెండింటినీ సమన్వయం చేస్తూ, అంధత్వ నివారణలో ఒక కొత్త చరిత్ర రాస్తున్నారు. వేలాది మందికి తిరిగి కంటి వెలుగు ప్రసాదించడం మహత్తరమైన సేవలలో ఒకటిగా చెప్పవచ్చు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న శంకర నేత్రాలయం వైద్యులు

ప్రజల మనసులు గెలిచిన సేవ

ఈ ఉచిత వైద్య శిబిరాల వల్ల పేదలకు వైద్యం అందడం మాత్రమే కాదు, వారికి ఉన్న భయాలు, అనిశ్చితులు కూడా తొలగిపోతున్నాయి. తమ జీవితాల్లో వెలుగుని తిరిగి ప్రసాదించినందుకు అనేక మంది వద్ధులు ఎమ్మెల్యే "కంటి వెలుగుల దేవుడు"గా కీర్తిస్తున్నారు.

- అమ్మి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్ గొల్లపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు, కనిగిరి మండలం

రాజకీయాలకు అతీతంగా మానవతా దక్పథంతో సేవ

వైద్యుడు అనే బిరుదుకు తగినట్టుగానే ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి తన నియోజకవర్గ ప్రజలకు మానవతా దక్పథంతో అండగా నిలుస్తున్నారు. సేవా కార్యక్రమాలకు ఆయన చూపిస్తున్న శ్రద్ధ, రాజకీయాలకే ఒక కొత్త నిర్వచనంగా నిలుస్తోంది.

- నలదిమ్మి కొండారెడ్డి, జమ్మలమడక పంచాయతీ సీనియర్ టిడిపి నాయకులు, కనిగిరి మండలం:

బల్లిపల్లిలోనే ట్రిపుల్ ఐటీ కళాశాల

విద్యాహబ్‌గా మారనున్న వెనుకబడిన ప్రాంతం -ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చొరవతో నెరవేరనున్న విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ప్రాంతం వెనుకబడింది. ఇంతవరకు విద్యార్థుల కలలు సాధారణ డిగ్రీ, పీజీ చదువుల వరకే పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు ఆ కలలకు కొత్త దారులు తెరుచుకున్నాయి. కనిగిరి మండలం బల్లిపల్లి భూముల్లో నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రాజెక్టు, ఈ ప్రాంత యువత భవిష్యత్తుకు నూతన దీపం వెలిగించబోతోంది.

భూముల పరిశీలనతో నూతన ఆశలు

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి స్వయంగా అధికారులు తోడుగా బల్లిపల్లిలోని భూములను పలుమార్లు పరిశీలించారు. భూముల విస్తీర్ణం, రహదారి సౌకర్యం, విద్యుత్, నీటి లభ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది కేవలం భూముల పరిశీలన మాత్రమే కాదు, కనిగిరి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ప్రయత్నం.

భూములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ట్రిపుల్ ఐటీ కళాశాల గురించి లోకేష్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజల మనసులో చిగురించిన కల:

మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీకి అనుసంధానంగా జరుగుతున్న ఈ చర్య ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. మన పిల్లలు కూడా హైదరాబాద్, బెంగళూరు వెళ్లకుండా ఇక్కడే అత్యాధునిక సాంకేతిక విద్య పొందగలరనే అనే ఆశ ప్రతి తల్లిదండ్రి కన్నుల్లో మెరిసిపోతోంది.

విద్యతో పాటు ఉపాధి అవకాశాలు :

త్రిబుల్ ఐటీ కళాశాల కేవలం చదువులకే పరిమితం కాదు. ఇక్కడి నుంచి ఐటీ రంగంలో కొత్త తరం నిపుణులు వెలువడతారు. ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంతీయంగా ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. కనిగిరి యువతకు ఇది ఒక సాంకేతిక విప్లవానికి శ్రీకారం.

త్రిబుల్ ఐటీ ఏర్పాటుతో వెనుకబాటు తనం పోతుంది

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రత్యేక చొరవతో కనిగిరి మండలం బల్లిపల్లిలో ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటు కానుంది. ఈ కళాశాల ఏర్పాటుతో కనిగిరి ప్రాంత వెనుకబాటు తనం పోతుంది. ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య చేరువ అవుతుంది.

- అట్లా అశోక్ రెడ్డి, ఊసుంవారిపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులు

విద్యా హబ్‌గా మారనున్న కనిగిరి

కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద త్రిబుల్ ఐటీ కళాశాల నిర్మాణం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చొరవతో ప్రారంభం కానుంది. ఫలితంగా కనిగిరి ప్రాంతం విద్యాహబ్‌గా మారే అవకాశం ఉంది. విద్యతో పాటు ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

- గంజి గుంట శ్రీనివాసులు, టిడిపి బీసీ సెల్ మండలం అధ్యక్షులు

పాడి పరిశ్రమకు పునరుజ్జీవం

రూ.3 కోట్లతో ప్రతి పంచాయతీలో గోకులం షెడ్లు -కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి విశేష కృషి

ప్రజాశక్తి-కనిగిరి

గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

వృత్తంలో (గోకుల షెడ్డు)

గ్రామీణ జీవన విధానంలో పాడి పరిశ్రమకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. పశువులు రైతులకు ఆర్థిక బలం మాత్రమే కాకుండా, కుటుంబానికి ఆధారమైన సంపదగా ఉంటాయి. కానీ సరైన వసతులు లేక రైతులు తమ పశు వులను సంరక్షించుకోవడంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాడి పరిశ్రమ అభివద్ధికి ముందడుగు వేశారు.

రూ.3 కోట్లతో గోకులం షెడ్లు:

రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులను వినియోగించి, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ప్రతి పంచాయతీలో గోకులం షెడ్లు ఏర్పాటు చేశారు. ఈ షెడ్ల ద్వారా పశువులకు సురక్షితమైన వసతి, తాగునీరు, మేత, వైద్య సహాయం వంటి వసతులు అందుతున్నాయి. వర్షంలోనూ, ఎండలోనూ రక్షించు కోవడంలో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు గోకు లం షెడ్ల ఏర్పాటుతో పశువులు రక్షిత వాతావరణంలో పెరిగి, పాల ఉత్పత్తి కూడా మెరుగుపడుతోంది.

రైతుల్లో ఆనందం:

గోకులం షెడ్లు ఏర్పడిన తర్వాత మా పశువులు సురక్షితంగా ఉంటున్నాయి. పాలు కూడా ఎక్కువగా ఇస్తున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సదుపాయాలు పాడి రైతులకు ఆర్థిక భరోసా కలిగించడమే కాకుండా వారి కష్టాన్ని తగ్గించాయి.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపు:

పాడి పరిశ్రమ అభివృద్ధి చెందడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తి లభించింది. పాల ఉత్పత్తుల ఆధా రంగా చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగు తున్నాయి. రైతులు తమ కుటుంబాలతో సంతోషంగా జీవించగలుగుతున్నారు. మూడు కోట్ల వ్యయంతో ప్రతి పంచాయతీలో గోకులం షెడ్ల ఏర్పాట్లు కనిగిరి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాయి. పశువులను రక్షిస్తూ, రైతులకు ఆదాయాన్ని పెంచుతూ, పాడి పరిశ్రమకు కొత్త ఊపునిస్తున్నాయి. ఈ సేవా కార్యక్రమం ద్వారా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గ్రామీణ అభివద్ధికి ఒక కొత్త దిశ చూపిస్తున్నారు.

గోకులం షెడ్లతో పశుపోషకులకు ప్రయోజనకరం

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో నియోజక వర్గంలోని ప్రతి పంచాయతీలో గోకు లం షెడ్లు నిర్మించడం జరి గింది. ఈ షెడ్లు పోషకులకు ఎం తో ప్రయోజనకరంగా ఉన్నాయి.

- బొల్లా నాగేశ్వరరావు, మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి

పాడి పరిశ్రమకు ఊతం

రూ 3 కోట్లతో గోకులం షెడ్లను ఎమ్మెల్యే చొరవతో నియోజక వర్గంలో నిర్మించారు. ఈ షెడ్లు వలన పశువులకు సురక్షి తమైన వసతి, సౌకర్యాలు మెరు గుపడ్డాయి. పాడి పరిశ్రమకు పునర్జీవం వచ్చేలా ఎమ్మెల్యే కషి చేయడంతో పశుపోషకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

- బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, ఏరువారిపల్లి జనరల్ సెక్రెటరీ

వెలిగండ్ల మండలానికి రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన 'ఉగ్ర'

ప్రజాశక్తి - వెలిగండ్ల

రాజకీయంగా వెలిగండ్ల మండలం చైతన్యం కలిగిన మండలం. ఈ మండలం నుంచి గతంలో ఇద్దరు ఎమ్మెల్యేలు పనిచేశారు. సిపిఎం తరఫున వెలిగండ్ల మండలం సూరవారిపల్లి గ్రామానికి చెందిన సూరా పాపిరెడ్డి కనిగిరి ఎమ్మెల్యేగా పనిచేశాడు. 1983లో ఇదే మండలం ఇమ్మడి చెరువు గ్రామానికి చెందిన ముక్కు కాశిరెడ్డి టిడిపి తరఫున మూడు సార్లు ఎమ్మెల్యేగానూ, జిల్లా పరిషత్ చైర్మన్‌గానూ పని చేశాడు. 2009లో కనిగిరి ఎమ్మెల్యేగా గెలిచిన ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వెలిగండ్ల మండలానికి రాజకీయంగా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి జిల్లాలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చాడు. డిసిఎంఎస్ పదవిని వెలిగండ్ల మండలం వెదుళ్ల చెరువు గ్రామానికి చెందిన బీరం వెంకటేశ్వరరెడ్డికి వచ్చేలా కృషి చేశారు. రెండోసారి 2024లో ఎమ్మెల్యేగా గెలిచి వెలిగండ్ల మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపి జిల్లా నామినేటెడ్ పదవులు సాధించారు. అదే గ్రామానికి చెందిన శ్యామల కాశిరెడ్డికి డిసిఎంఎస్ పదవి వరించేటట్లు చేసి మండలానికి రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. ఈ విధంగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు డిసిఎంఎస్ పదవులను మండలానికి తీసుకొచ్చారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కనిగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు అద్దంకి రంగబాబు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి రైతుల సమస్యలను దగ్గరగా చూసిన అద్దంకి రంగ బాబు, ప్రాథమిక వ్యవసాయ పర పతి సంఘం అధ్యక్షుడిగా బాధ్య తలు చేపట్టినప్పటి నుంచి వ్యవస్థలో పలు మార్పులు తీసుకువచ్చారు. రైతుల నమ్మకాన్ని గెలుచుకుని, పారదర్శకతకు ప్రాధా న్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడు తూ రైతు సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యమని తెలిపారు. మన రైతు ఎప్పుడూ రుణాల కోసం తిరుగుతూ ఇబ్బందులు పడకూడదు. అందుకే రుణాల మంజూరులో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి రైతుకూ సమయానికి రుణాలు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాత పద్ధతుల్లో కాగితాల ఆధారంగా రికార్డులు ఉంచడం వల్ల అనేక లో పాలు వచ్చేవి. కొంతమంది దుర్విని యోగం చేసే అవకాశమూ ఉండేది. అందుకే తాము రికార్డుల కంప్యూటరీకరణ ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రతి లావాదేవీ కంప్యూటర్లో స్పష్టంగా నమోదవు తోందన్నారు. రైతులు ఎప్పుడైనా తమ ఖాతా వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని, దీనివల్ల ఎటువంటి మోసాలకు తావు ఉండదని అన్నారు. తాము రైతుల అవసరాలను బట్టి రుణాలను విభజించినట్లు చెప్పారు. సాగు కాలానికి ముందే తక్షణ రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఒవి రోడ్డు నిర్మాణంతో తీరిన కష్టాలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వైసిపి ఐదేళ్ల పాలనలో కనిగిరి నుంచి కంభం వెళ్లే ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురైంది. నిధులు మంజూరైనా ప్రజా ప్రతినిధులు తారు రోడ్డు నిర్మించలేదు. గతంలో కనిగిరి-వేములపాడు రోడ్డును తొమిది కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు కోసం ప్రభుత్వం నిధులు మంజూ రు చేసింది. కొన్ని కారణాల వలన డబుల్ రోడ్డు పనులు నిలిచిపోయాయి. దీంతో హనుమం తునిపాడు మండల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనతికాలంలోనే తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనిగిరి నుంచి కంభం వెళ్లే ప్రధాన రహదారి గతంలో ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నిర్మించారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణ పనులు జరుగుతున్న రోడ్డు

కనిగిరిలో విద్యా విప్లవం

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ప్రత్యేక కృషితో అభివృద్ధి చెందుతున్న విద్యాసంస్థలు, వసతి గృహాలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపర్చే దిశగా కీలక నిర్ణయా లు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'విద్యే నిజమైన ఆయుధం' అన్న నమ్మకంతో, పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

వసతి గృహాల మెరుగుదలకు రూ.1.58 కోట్లు

నియోజకవర్గంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు రూ.1.58 కోట్ల నిధుల ను మంజూరు చేయించి, విద్యార్థులు సౌకర్యవం తంగా ఉండేలా అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. కనిగిరి ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను తనిఖీ చేసిన సందర్భంగా విద్యార్థుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టడం ఆయనకు విద్యార్థులపై ఉన్న శ్రద్ధకు నిదర్శనం.

ప్రభుత్వ నిధులు, దాతల సహకారం

కేవలం ప్రభుత్వ నిధులతోనే కాకుండా, దాతల సహకారాన్ని సమీకరించి మరిన్ని సదు పాయాలను కల్పించారు. విద్యార్థులకు ఆహార సమస్యలు తలెత్తకుండా, ప్రభుత్వం సరఫరా చేసే ముందే స్వయంగా సన్న బియ్యాన్ని అందించడం ఆయనకు పేద విద్యార్థుల పట్ల ఉన్న మమతానురాగాల్ని చూపిస్తుంది.

కస్తూర్బా పాఠశాలల్లో నూతన తరగతి గదులు

కనిగిరి, వెలిగండ్ల, పిసిపల్లి, పామూరు మండలాల్లోని కస్తూర్బా బాలికల పాఠశాలల్లో రూ.10 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మా ణ పనులు ప్రారంభించడం ద్వారా వందలాది మంది బాలికలకు విద్య లభిస్తోంది.

ఆర్వో ప్లాంట్లతో శుద్ధజల సౌకర్యం..

కనిగిరి ఇంటిగ్రేటెడ్ హాస్టల్, కంచర్లవారిపల్లి హై స్కూల్, పిసిపల్లి కస్తూర్బా పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయించడం మరో విశేషం. దీతో విద్యార్థులు ఆరోగ్యకరమైన తాగునీటిని సులభంగా పొందుతున్నారు. విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఉగ్ర

గ్రంథాలయ భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

విద్యార్థుల కోసం సమగ్ర దృష్టి: ముచ్చుమారి చెంచిరెడ్డి, నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు, కనిగిరి

ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల ను ఆధునిక సౌకర్యాలతో తీర్చి దిద్దుతూ, విద్యార్థులు కష్టాలు లేకుండా చదువుపై దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవడం, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి విద్య పట్ల ఉన్న కట్టుబాటుకు స్పష్టమైన నిదర్శనం.

విద్యారంగ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు, కనిగిరి

కనిగిరి విద్యా విప్లవం కేవలం సదుపాయాలకే పరిమితం కాకుండా, పేద, వెనుకబడిన విద్యార్థుల జీవితాలను వెలిగించే దీపస్తంభంలా నిలుస్తోంది. విద్యారంగ అభివృద్ధికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రథమ ప్రాధాన్యత కల్పించి కృషి చేయడం అభినందనీయం.

అన్నదాత క్షేమం కోరిన రైతుబిడ్డ

ప్రారంభానికి సిద్ధమైన కనిగిరి రైతు బజార్

ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో రైతు బజార్ నిర్మాణం

వైసీపీ హయాంలో మంజూరుకే పరిమితం

దళారీ వ్యవస్థ లేకుండా రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి-కనిగిరి

దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు. గ్రామాలు పచ్చగా కళకళలాడుతూ ఉండాలంటే పాడిపంటలు సమృద్ధిగా పండాలి. ప్రజల నోట్లోకి వేలు వెళ్లాలి అంటే రైతు శ్రమించి పంటలు పండించాలి. రైతు ఉత్సాహంగా పంటలు పండించాలంటే దళారుల బారిన పడకుండా గిట్టుబాటు ధరను పొందాలి. అలా పొందితే రైతు సంతోషంగా పంటలు పండిస్తూ పదిమందికి అన్నం పెట్టేందుకు జీవితాంతం శ్రమిస్తూ వ్యవసాయం చేసేందుకు ఆసక్తి చూపుతాడు. కనిగిరి ప్రాంతంలోని రైతుల కష్టాలు తెలిసిన రైతుబిడ్డ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారి కష్టాలు తీరేలా అభ్యున్నతి సాధించేలా దళారీ వ్యవస్థను నిర్మూలించేలా వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా తాను మేలు చేయాలని తలచి రైతుల మరియు వినియోగదారుల కలను కార్యరూపం దాల్చేందుకు అడుగులు ముందుకు వేసి సఫలీకృతులయ్యారు. ఫలితంగా కనిగిరిలో నియోజకవర్గ స్థాయిలో రైతు బజార్ రూపుదిద్దుకుంది.

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర

వైసీపీ ప్రభుత్వంలో మంజూరికే పరిమితమైన రైతు బజార్

కనిగిరిలో రైతు బజార్ నిర్మాణం చేపట్టేందుకు రూ. 1.10 కోట్ల మార్కెట్ నిధులను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేస్తూ మూడేళ్ల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి కాంట్రాక్టర్ ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదన్న నెపంతో రైతు బజార్ నిర్మాణానికి ముందుకు రాలేదు. దీంతో రైతు బజార్ నిర్మాణం మంజూరుకే పరిమితం అయింది. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఓటమిపాలైంది. దీంతో రైతు బజార్ నిర్మాణం నిలిచిపోయింది.

కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో:

ఏడాది క్రితం అధికారంలోకి కూటమి ప్రభుత్వం రాగా కనిగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించారు. రైతు బిడ్డ అయిన ఆయన రైతుల సంక్షేమం కోసం ఆలోచించారు. ఎలాగైనా రైతు బజార్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం కలిగేలా చూడాలని ఆకాంక్షించారు. గట్టిగా ప్రయత్నం చేసి రైతు బజార్ నిర్మాణం చేపట్టేలా అనుమతులు తీసుకురావడం జరిగింది.

చకచకా సాగిన నిర్మాణ పనులు:

మూడేళ్లుగా నిర్మాణానికి నోచుకోని రైతు బజార్ నిర్మాణ పనులు శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో చకచకా సాగాయి. కేవలం 6 నెలల్లోనే నిర్మాణ పనులు పూర్తయ్యాయి. సుందరంగా రైతు బజార్ రూపుదిద్దుకొంది. 7 రూములు 30 స్టాల్స్ ఏర్పాటు చేసేలా నిర్మాణ పనులు జరిగాయి. త్వరలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ఈ రైతు బజార్‌ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

రైతుల మోములో వెల్లివిరుస్తున్న ఆనందం:

దళారులు లేకుండా దళారీ వ్యవస్థ లేకుండా రైతులు నేరుగా తమ పంటల ఉత్పత్తులను రైతు బజార్లో విక్రయించుకుని ఆర్థికంగా అభ్యున్నతి సాధించేందుకు అవకాశాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కల్పించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రైతులతో పాటు వినియోగదారులు తక్కువ ధరలకు పంటల ఉత్పత్తులు కొనుగోలు చేయవచ్చని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రైతు బజార్ నిర్మాణానికి కషి చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

రైతులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం

రైతులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా పెట్టుకొని రైతు బజార్‌ను కనిగిరిలో నిర్మించేందుకుఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేశారు. ఫలితంగా రైతు బజార్ రూపుదిద్దుకొంది.

- బాలు ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు, కనిగిరి

దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి

దళారీ వ్యవస్థ లేకుండా రైతులు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు రైతు బజార్ అవసరమని గుర్తించి రైతులకు అందు బాటులోకి తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేశారు. రైతు బజార్‌నిర్మాణంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

- గంగవరపు నాగిరెడ్డి, టిడిపి నాయకులు, కనిగిరి

వినియోగదారులకు కలగనున్న ప్రయోజనం

కనిగిరిలో రైతు బజార్ నిర్మాణం చేపట్టడం వల్ల రైతులతోపాటు వినియోగదారులకు ప్రయోజనం కలగనుంది. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల వద్ద నుంచి పంట ఉత్పత్తులను వినియోగదారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. రైతుకు, వినియోగదారునికి ప్రయోజనం కలిగేలా రైతు బజార్ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఉగ్ర కృషి చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

- నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు, కనిగిరి

నిలిచిపోయిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేశారు

గత ప్రభుత్వం హయాంలో మూడు సంవత్సరాల క్రితం రైతు బజార్ మంజూరు అయింది. కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో నిర్మాణం జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ చూపి తిరిగి మంజూరు చేయించి నిర్మాణం పనులను చురుకుగా సాగేలా కషి చేశారు. ఫలితంగా రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఎమ్మెల్యే కషితో రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది.

- రవిచంద్ర, ఏఎంసి సెక్రెటరీ, కనిగిరి

నిత్యం ప్రజలకు అందుబాటులో డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ప్రజా పాలనలో ప్రజల సమస్యల నాడి పట్టిన వైద్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేల కాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్య లను పరిష్కరిస్తున్నారని, ప్రజలతో సన్నిహితంగా ఉంటు న్నారని అన్నారు. ముఖ్యంగా, రేషన్ కార్డులు, నూతన ఇండ్లు వంటి కీలక అంశాలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన గమనించార న్నారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు రప్పించి మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించి గ్రామాల అభివద్ధికి తోడ్పాటు అందించారని చెప్పారు. ఉగ్ర నర్సింహారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నిజాయితీగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

కనిగిరి ఆర్టీసీ డిపో.. ఆదాయం బారెడు.. అభివృద్ధి మూరెడు

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి అత్యంత వెనుకబడిన ప్రాంతం. కనిగిరి నియోజకవర్గ కేంద్ర పరిధిలో ఆర్టీసీ డిపో ఉంది. ఆంధ్ర తెలంగాణ కలిసి ఉన్న ఉమ్మడి ఆంధ్రాలోనే కనిగిరి ఆర్టీసీ డిపోకు మంచి గుర్తింపు పేరు ఉంది. కనిగిరి డిపో నుంచి బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం తదితర దూర ప్రాంతాలతో పాటు అన్ని ప్రాంతాలకు సర్వీసులను నడపడం జరుగుతుంది. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆదాయం వచ్చే డిపోలలో కనిగిరి ద్వితీయ లేదా తతీయ స్థానాల్లో నిలవడం గతంలో జరిగింది. ప్రస్తుతం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదాయం వచ్చే డిపోలలో కనిగిరి డిపో ఒకటి అని చెప్పవచ్చు. కోట్లల్లో ఆదాయం వస్తున్నప్పటికీ డిపో మాత్రం

కనిగిరి ఆర్టిసి బస్టాండు

అభివృద్ధికి నోచుకోలేదు. ఆదాయానికి తగ్గట్టు కనిగిరి ఆర్టీసీ డిపోను అభివృద్ధి చేసి ప్రయాణికులకు, ఆర్టీసీ కార్మికులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉంది.

వైభవం కోల్పోయిన ఆర్అండ్బి గెస్ట్ హౌస్

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ కేంద్రంలో ఆర్అండ్బి ఈఈ కార్యాలయం, గెస్ట్ హౌస్ ఉంది. గతంలో ఈ గెస్ట్ హౌస్ ఎంతో ప్రయోజనకరంగా ఉండేది. జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు, ఇతర అధికారులు, పాలకులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ గెస్ట్ హౌస్లో బస చేసేవారు. కానీ ఆర్అండ్బి గెస్ట్ హౌస్ నేడు వైభవం కోల్పోయి శిథిలా వస్థలో ఉంది. అతిథులకు ఆతిథ్యం ఇవ్వలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అధికారులు, ప్రోటోకాల్ ఉన్న పాలకు లు, నాయకులు వచ్చినప్పు డు బస చేసేందుకు వెతుక్కో వాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా

పాలకులు, అధికారులు చొరవ చూపి ఆర్అండ్ బి అతిథి గృహాన్ని వినియోగంలోకి వచ్చేలా ఆతిథ్యానికి పనికి వచ్చేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉగ్ర రాకతో గ్రామాభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి శాసనసభ్యులుగా ఎన్నికైన నాటినుండి హనుమంతునిపాడు మండలం ఉమ్మనపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి చేయూతనందిస్తున్నారని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మువ్వ రంగ సాయి యాదవ్ తెలిపారు. ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏడాది కాలంలో గ్రామంలోని దళిత కాలనీలలో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించి సైడ్ కాలవల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని అన్నారు. నందనవనం నుండి ఉమ్మనపల్లికి రూ.35 లక్షలతో సిసి రోడ్ నిర్మించారని తెలిపారు. వేములపాడు ఉమ్మనపల్లి రోడ్ కు ఇరువైపులా చిల్ల చెట్లు,పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడే వాళ్ళమని పంచాయతీ నిధులు రప్పించే చిల్ల చెట్లను, మొక్కలను తొలగించి తొలగించామని తెలిపారు.

ఏడాది పాలనలో కనిగిరి ముందడుగు

- అడ్డంకులు తొలగి చకచకా సాగిన అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే ఉగ్ర చొరవతో త్వరలో కూత పెట్టనున్న రైలు
- అందుబాటులోకి రానున్న గ్రీన్ ఫీల్డ్ హైవే
- తీరనున్న గ్రామీణ ప్రాంత ప్రజల తాగునీటి కష్టాలు
- యువతకు కలగనున్న ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కనిగిరి

ఏడాది పాలన కాలంలోనే కనిగిరి అభివృద్ధి దిశగా పలు కీలక ప్రాజెక్టులను ముందుకు నడిపిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనదైన కృషితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని, సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగు వేస్తూ ఆయన పలు రంగాల్లో శాశ్వత పరిష్కారాలు చూపించారు.

నిలిచిన పనులకు మోక్షం

నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే మార్గం పనులు ఆగిపోవడం గమనించిన ఎమ్మెల్యే ఉగ్ర స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్య కార్యదర్శి విజయా నంద్‌లతో సంప్రదింపులు జరిపి సుమారు 12 కోట్ల భూ పరిహారం మంజూరు చేయించారు. దీని ఫలితంగా నిలిచి పోయిన పనులు మళ్లీ వేగవంతమై, రైల్వే ట్రాక్, స్టేషన్

నిర్మాణం పురోగతిలో ఉన్నాయి. ఇటీవల ట్రైల్ రన్ కూడా విజయవంతంగా పూర్తవ్వగా, త్వర లోనే ప్రజలకు రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇది కనిగిరి అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచే అవకాశముంది.

గ్రీన్ ఫీల్డ్ హైవేకు అడ్డంకుల తొలగింపు

హైవే నిర్మాణ పనులు నిలిచిపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతాలను సం దర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. ఫలితంగా పనులు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగుతున్నాయి. ఇది భవిష్యత్తులో కనిగిరి రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచనుంది.

గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, రూ.112.6 లక్షలతో పైప్‌లైన్ ఆధునీకరణ పనులు చేపట్టారు. దీని ద్వారా గ్రామాల్లో నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి రానుంది.

నూతన బస్సులతో రవాణా మెరుగుదల

కనిగిరి ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం 27 కొత్త బస్సులు డిపోకు మంజూరు చేయించడంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 2023 డిసెంబర్ నుంచి వితంతువులు, పేద మహిళలు, విద్యార్థులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందించి, అనంతరం వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేశారు. దీని ద్వారా మహిళలు స్వయంశక్తితో స్వావలంబన సాధించేలా ప్రోత్సహించారు.

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సౌకర్యాల విస్తరణ కోసం రూ.5 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టగా, పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

ఎన్నో ఏళ్లుగా కనిగిరి పట్టణంలో ప్రజలు ట్రాఫిక్ సమస్య తో ఇబ్బంది పడుతున్నారు. సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ట్రాఫిక్ సమస్య పరిష్కారా నికి మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన రోడ్లను వన్ వేగా మార్చి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. పీసీ పల్లి మండలం లింగన్నపాలెంలో వలసల నివారణ స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూ.7 కోట్లతో ఎంఎస్ఎం ఈ పార్కు నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. మోపాడు రిజర్వాయర్ ఆధునీకరణ, ప్రధాన రోడ్డు నుంచి రిజర్వాయర్ వరకు తారు రోడ్డు నిర్మాణం, తూము గేట్ల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపారు. వెలిగండ్ల మండలం గన్నవరంలో ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని. రూ.1.85 కోట్లతో పునర్నిర్మాణాన్ని చేపట్టారు. కనిగిరి నియో జకవర్గంలోని 6 మండలాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తొలి ఏడాదిలోనే 561 మందికి సుమారు రూ.3.25 కోట్ల సహాయం అందించి కనిగిరి చరిత్రలో రికార్డు సృష్టించారు. వల సల బాధల నుంచి కనిగిరి ప్రాంత ప్రజలను విముక్తి చేయాలనే

పైప్‌లైన్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

దీక్షతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రముఖ దిగ్గజ సంస్థ రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ సహకారంతో పీసీ పల్లి మండలం దివాకరపురంలో రూ.139 కోట్లతో 475 ఎకరాల్లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏడాది పాలన కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేసేందుకు ఆయన చేసిన కృషిని ప్రజలు హర్షిస్తున్నారు. అభినందనలతో ముంచెత్తుతున్నారు.

సమస్యలు పరిష్కరించగల సత్తా ఉగ్ర సొంతం

- షేక్ ఫిరోజ్, కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు

ప్రజల సమస్యలు ఏవైనా అవి పరిష్కారం దిశగా నడవాలన్న సంకల్పంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కృషి ఫలితంగా కనిగిరి అభివృద్ధి శక్తివంతమైన మార్గంలో ముందుకు సాగుతోంది. సమస్యలు ఎంత పెద్దవైనా వాటిని పరిష్కరించే నాయకత్వం ఆయన సొంతం. గొప్ప నాయకుడితో కలిసి పయనించడం గర్వంగా ఉంది.

అభివృద్ధి అంటే ఉగ్ర.. ఉగ్ర అంటే అభివృద్ధి

- తమ్మినేని వెంకట్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు, కనిగిరి

అభివృద్ధి అంటే కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అనేలా ఏడాది పాలనలో రుజువు చేసిన గొప్ప నాయకుడు. ఆదర్శవంతమైన పాలన సాగిస్తూ కనిగిరి ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా నిరంతరం శ్రమించడం ఆయనకే సొంతం. అటువంటి గొప్ప నాయకుడు కనిగిరి ఎమ్మెల్యే కావటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. అభివృద్ధిలో ఆయనకు ఎవరూ సాటి రాని విధంగా మరో నాలుగేళ్ల పాలన దిగ్విజయంగా సాగనుంది.

"హృదయపూర్వక శుభాకాంక్షలు"
చెరగని చిరునవ్వే ఆభరణం...తరగని ఆత్మ విశ్వాసం ఆయుధం..
ప్రగతి సాధన ఆయన నైజం...
ప్రజాసంక్షేమం ఆయన లక్ష్యం...మాకు అత్యంత ఆప్తులు...
ఆత్మీయులు సన్నిహితులు.. కనిగిరి శాసనసభ్యులు
డా||శ్రీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఏడాదిపాలన పూర్తిచేసుకొని
రెండవ వసంతంలో కొనసాగుతున్న
శుభ సందర్భంగా
ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు
పువ్వాడి సుభాష్ చంద్రబోస్
పెద్దఅలవలపాడు, పిసిపల్లి మండలం, ప్రకాశం జిల్లా

గ్రామీణ రోడ్లకు మహర్దశ

నందనవనంలో సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని గ్రామీణ రోడ్లకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సారథ్యంలో మహర్దశ పట్టిందని మండలంలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి శాసనసభ్యులుగా బాధ్యతలు చేపట్టిన సంవత్సరకాలంలో వెంగపల్లి నుంచి ఎలికవారి పల్లి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎంతోమంది పాలకులు మారినా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని, గత వైసీపీ ప్రజా ప్రతినిధులు ఐదేళ్లలో తారు రోడ్డు వేయలేకపోయారని అన్నారు. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉగ్ర నరసింహారెడ్డి నిధులు మంజూరు చేయించి కోటి రూపాయలతో తారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చినందుకు ఎలుకవారి పల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. తిమ్మారెడ్డిపల్లి నుంచి చిన్న గొల్లపల్లి, నల్లగండ్ల గ్రామాలకు ఎన్నో సంవత్సరాలుగా గుంతల రోడ్డులో ప్రయాణం చేస్తున్నామని, గుంతల రోడ్డులో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తూ ఉంటామని, రోజువారి కూలీలలో సగం డబ్బులను వాహన రిపేర్లకు వెచ్చించాల్సి వస్తుందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.90 లక్షలతో తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించింది. వేగవంతంగా పనులు పూర్తిచేసి తమ కష్టాలను తీర్చారని చిన్న గొల్లపల్లి, నల్లగండ్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వాలిచెర్ల ఎస్సీ కాలనీలో 35 లక్షలు, రామయపల్లి ఎస్సీ కాలనీలో 33 లక్షలు, దాసరిపల్లిలో 10 లక్షలు, హనుమంతుని పాడులో పది లక్షలు, వాలిచర్లలో 10 లక్షలు, గొల్లపల్లిలో 10 లక్షలు, మహామందాపురంలో 10 లక్షలు, దొడ్డిచింతలలో 10 లక్షలు, ఉమ్మన్నపల్లిలో 10 లక్షలు, మిట్టపాలెంలో పది లక్షల విలువగల సిమెంట్ రోడ్డు నిర్మాణాలను చేపట్టి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరంతర శ్రామికుడు డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

గాయం తిరుపతిరెడ్డి

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిరంతర శ్రామికుడిగా మారి హనుమంతునిపాడు మండలాన్ని అభివృద్ధి చేస్తున్నారని టిడిపి హనుమంతునిపాడు మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి అన్నారు. మండల అభివృద్ధికి కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని 23 గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి రూ.13 కోట్లు మంజూరు చేయిం చిన ఘనత ఉగ్ర నరసింహారెడ్డికే దక్కుతుంద న్నారు. కనిగిరి నుంచి హనుమంతుని పాడు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టి స్థానికులు, రైతుల ఇబ్బందులు తీర్చారని తెలిపారు. మిగిలిన హనుమంతునిపాడు నుంచి వేములపాడు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లయితే రోడ్డు ప్రమాదాలు నివారించినవారు అవుతారని అన్నారు.

అభివృద్ధి దిశగా హనుమంతునిపాడు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం ఏర్పాటు అయ్యి దశాబ్దాలు దాటినప్పటికీ మండల కేంద్రంలో అభివృద్ధి జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉంది. ఉగ్ర నరసింహా రెడ్డి కనిగిరి శాసనసభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి మండల కేంద్రం రూపు రేఖలు మారుతూ అభివృద్ధి వైపు పరిగెడుతోంది. ఎన్నో ఏళ్ల నాటి కల ఇన్నాళ్లకు మండల కేంద్రంలోని రోడ్లకు మహర్దశ పట్టిందని గ్రామస్తులు అంటున్నారు. చినుకు పడితే ప్రధాన రహదారిలో నడవలేక నానా అవస్థలు పడుతూ అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నామని, డ్రైనేజీ, ఇంటింటికీ కుళాయి, సిసి రోడ్డు నిర్మాణం ఉగ్ర నరసింహారెడ్డి పూర్తి చేశారు. కేజీబీవీ పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం కోసం రూ.46 లక్షలతో అభివృద్ధి కార్యక్రమం చేపట్టారు. పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం కోసం రూ.13 లక్షలు కేటాయించారు. శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఉగ్ర నరసింహారెడ్డి సొంత నిధులు వెచ్చించి సన్న బియ్యంతో రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. హనుమంతునిపాడు మండల కేంద్రమైనప్పటికీ ఎన్నో ఏళ్లుగా పోలీస్ కార్యాలయం కనిగిరి టౌన్‌లో ఉంటూ ఉన్నది. గతంలో నిర్మాణం పూర్తికాకుండానే ప్రారంభోత్సవం చేసి గత పాలకులు గొప్పలు చెప్పుకున్నారు. ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి పోలీస్ కార్యాలయం మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన పోలీస్ కార్యాలయం భవన నిర్మాణం పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. గ్రామంలోని అభివృద్ధిని చూసి హనుమంతుని పాడు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

హనుమంతునిపాడులో నూతనంగా నిర్మించిన సిసి రోడ్

ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

గంటా శ్రీనివాసరెడ్డి

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో హనుమంతునిపాడు గ్రామ అభివృద్ధి జరిగిందని తెలుగు దేశం పార్టీ నాయకులు గంటా శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో వర్షం పడితే వర్షం నీరు పోవడానికి సైడ్ కాలు లేక ఇళ్లల్లోకి వర్షపునీరు చేరి ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. సైడ్ కాలువల ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుందో అధికారుల తో అంచనా వేయించారని అన్నారు. కేజీబీవీ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేక రాత్రి సమయాలలో పాములు, విష సర్పాలు పాఠశాల ఆవరణంలోకి వస్తాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన తదనంతరం కేజీబీవీ పాఠశాలకు 13 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుంతలమయమై వర్షపు నీరు చేరి గుంతలు ఎంత లోతు ఉన్నాయో తెలియక వాహన దారులు ప్రమాదానికి గురయ్యే వారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్ నిర్మాణం చేపట్టారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుంచి తమ గ్రామ అభివృద్ధి పైన దృష్టి సారించి ప్రగతి పథం వైపు నడిపిస్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో తిరిగి ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలు అంటున్నట్లు తెలిపారు.

పామూరు చుట్టూ రింగ్ రోడ్డు

ప్రజాశక్తి-పామూరు

పట్టు పట్టి సాధించడమే ఉగ్ర అన్న లక్ష్యం అని ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు అన్నారు. ఏటేటా పామూరు పట్టణం అభివృద్ధి బాటలో పయనిస్తోంది. పట్టణానికి నాలుగు దిక్కులు నేషనల్ హైవే రోడ్ ఏర్పడి పట్టణం వ్యాపార కేంద్రంగా ఏర్పడింది. నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారి కోట్ల రూపాయలు ధర పలుకుతుంది. కనిగిరి శాసనసభ్యులు నరసింహారెడ్డి పామూరు పట్టణాన్ని వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గెలిచిన వెంటనే పామూరు పట్టణానికి ఐదు కోట్ల రూపాయల నిధులు ఇచ్చి సిసి రోడ్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆటస్థలం, బోడవాడ పంచాయతీలో నిమ్స్ కంపెనీలు తెచ్చి నిరు ద్యోగులకు ఉపాధి కల్పించడం, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేసి సాధించి పామూరు మండల ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని పలువురు కోరుతున్నారు.

రమా శ్రీనివాసులు, ఏఎంసి చైర్మన్

సమస్యల పరిష్కారం ఎమ్మెల్యే ఉగ్రకే సొంతం

బాలు ఓబుల్ రెడ్డి, టిడిపి నియోజకవర్గం సీనియర్ నాయకులు, కనిగిరి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా నెలకొన్న సమస్యలను ఎన్నికైన ఏడాది కాలంలోనే పరిష్కరించిన ఘనత కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికే దక్కిందని టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు బాలు ఓబుల్‌రెడ్డి తెలియజేశారు. పది సంవత్సరాలుగా బైపాస్ నిర్మాణం నిలిచిపోగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి పూర్తి చేశారన్నారు. పేరంగుడి కొత్తపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం నిలిచిపోగా బాధితుల సమస్యలు తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వారికి పరిహారం ఇప్పించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. ఫలితంగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సహకారంతో వలసల నివారణకు రాష్ట్రంలో తొలిసారిగా రిలయన్స్ బయో కంప్రెస్డ్ గ్యాస్ యూనిట్ ఏర్పాటుకు భూమి పూజను నిర్వహించి పనులు వేగవంతంగా సాగేలా ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా పేరంగుడిపల్లి వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన గురుకుల పాఠశాల పనులు పూర్తిచేసి ప్రారంభించేందుకు నిధులను మంజూరు చేయించారన్నారు. మున్సిపాలిటీలో నీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ స్కీంను వేగవంతంగా అమలు జరిగేలా చూసేందుకు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. పదవులను ఆశించకుండా కనిగిరి ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా జన్మభూమి రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తూ నిధులు సాధిస్తూ కనిగిరి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని తెలిపారు. మరో నాలుగేళ్ల పాలనలో కనిగిరి కనకగిరిగా మారుతుందని రూపురేఖలు మారిపోతాయని తెలిపారు.

అభివృద్ధి వైపు అడుగులు

ప్రజాశక్తి-పీసీ పల్లి

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పీసీ పల్లి మండలంలో రిలయన్స్ వారి బయో గ్యాస్ ప్లాంట్‌ను శంకుస్థాపన చేశారు. ఎన్నికలకు ముందు యువగళం పేరుతో నారా లోకేష్ పీసీపల్లి మండలానికి వచ్చినప్పుడు స్థానిక కరువు పరిస్థితులను, వలసలను గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా పెద అలవల పాడులో జరిగిన బహిరంగ సభలో, ఎన్నికల్లో గెలిచిన తర్వాత పీసీ పల్లి మండల శాశ్వత అభివృద్ధికి కృషి చేస్తానని ఆనాడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రజలకు వాగ్దానం ఇచ్చారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎన్నికల్లో గెలిచిన తర్వాత పీసీ పల్లి మండల శాశ్వత అభివృద్ధికి ఏదైనా దీర్ఘకాలిక ప్రణాళికతో పరిశ్రమను ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ వారు ముందుకు వచ్చిన సందర్భంగా మొదటి ప్లాంటును పీసీ పల్లి మండలం దివాకరపురంలో ఏర్పాటు చేసే విధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఒప్పించి తీవ్రంగా కృషి చేశారు. దీనికి ఏప్రిల్ 2వ తేదీన శంకుస్థాపన చేశారు. విద్యుత్తు సౌకర్యం, మొత్తం 475 ఎకరాల భూమిని చదును చేయడం, సెల్ ఫోన్ టవర్ లాంటివి, రెండు వైపులా రోడ్లు ఏర్పాటు చేయటం, లాంటి పనులు మొత్తం శంకుస్థాపన అవసరమైన పనులు మొత్తం శరవేగంగా చేయించారు. ప్రతిరోజూ ఉగ్ర నరసింహారెడ్డి ప్లాంట్ ఆవరణలోకి వచ్చి, లేదా ఫోన్ ద్వారా పనులు పర్యవేక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు, కలెక్టర్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా బయో గ్యాస్ ప్రాంతానికి వచ్చి పనులను పర్యవేక్షించి అధికారులపై ఒత్తిడి తెచ్చి సకాలంలో పూర్తయ్యేలాగా కృషి చేశారు. అందులో భాగంగా గత ఏప్రిల్ రెండో తేదీన మండలంలోని దివాకరపురం సమీపంలో సర్వే నెంబర్ 652లో 475.57 సెంట్లు భూమిలో 131 కోట్లతో కంప్రెసడ్ బయోగ్యాస్ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన రోజు కనిగిరి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల ప్రజలు పీసీ పల్లి మండలానికి రావడంతో పండుగ వాతావరణం తలపించింది. ఈ శంకుస్థాపనకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిసి పల్లి మండల వాసులకు శాశ్వత అభివృద్ధి కోసం ఉగ్ర తన మార్క్‌ను పీసీపల్లి మండలంలో చూపించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా దీర్ఘకాలిక ప్రయోజనం కోసం పాలేరు రిజర్వాయర్ నిర్మించారు. అదేవిధంగా ఈసారి ఎన్నికల గెలిచిన తర్వాత వలసల నివారణకు, స్థానికంగా ఉపాధి కల్పనకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు కృషి చేశారు. ఈ గ్యాస్ ప్లాంట్ నిర్మాణం పూర్తయి గ్యాస్ ఉత్పత్తి పని ప్రారంభిస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,000 మందికి ఉపాధి దొరుకుతుంది. ఈ యూనిట్ పూర్తయి అమల్లోకి వస్తే 5,000 ఎకరాలలో నెపియర్ గడ్డిని అవసరం అవుతుంది. ఈ గడ్డిని ద్వారా గ్యాస్ తయారు చేస్తారు. గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యం 100 టి.బి. ఈ గ్యాస్ ప్లాంట్ వల్ల కాలుష్యం లేని పరిశ్రమగా ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చిన భూమి పోను సుమారు 1500 ఎకరాల భూమిలో గడ్డి పెంపకం అవసరం. ఈ గడ్డిని రైతులు పెంచితే వారి దగ్గర గడ్డికి టన్ను లెక్కన కొనుగోలు చేస్తారు. లేదా రిలయన్స్ వారికి భూములను కౌలుకిస్తే వారికి సంవత్సరానికి కౌలు చెల్లిస్తారు. 5,000 ఎకరాల భూమి ప్రత్యక్షంగా పరోక్షంగా వినియోగంలోకి వస్తుంది. రైతులు గడ్డిని పెంచితే ప్రత్యక్షంగా రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది లేదా గడ్డి పెంచేందుకు నీటి సౌకర్యం లేక మరి ఇతర పరిస్థితులు అనుకూలించకపోయినా, రిలయన్స్ వారికి భూములప్పగించినా కౌలు చెల్లిస్తారు. ఈ కౌలు కూడా రెండు సంవత్సరాలకు కొంత శాతం కౌలు రేటు పెంచుతూ ప్రజలకు చెల్లిస్తారు. బయోగ్యాస్ పరిశ్రమను పీసీ పల్లి మండలంలో ఏర్పాటు చేయటం మూలంగా మండల వాసులకు ఉపాధి ప్రత్యక్షంగా పెరుగుతుంది. గ్యాస్ ప్లాంట్ పనులు ప్రారంభమైతే అందులో పనిచేసే వారికి అవసరమైన భోజన సదుపాయం, వాటివల్ల మరి కొంతమందికి పరోక్షంగా వ్యాపారం జరిగి ఉపయోగకరంగా ఉంటుంది. ఇందుకోసం ఈ ప్లాంట్ వద్దకు వచ్చే అధికారులు, వ్యాపారుల కోసం ఆరు కోట్ల రూపాయలతో సుమారు 6 కిలోమీటర్ల ద్వారా తారు రోడ్డుని ఏర్పాటు చేశారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసే భూమిలో ఈ మధ్యనే ప్రహరీ నిర్మాణానికి కూడా ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేకంగా దృష్టి సారించి శాశ్వత అభివృద్ధికి కృషి చేయడం పట్ల మండల వాసులు కూడా అభినందనలు తెలుపుతున్నారు.

బయో గ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నారా లోకేష్, పక్కన ఎమ్మెల్యే ఉగ్ర (ఫైల్)

హృదయపూర్వక శుభాకాంక్షలు
అందరినీ ఆత్మీయతతో పలకరిస్తూ..
కార్యకర్తలను ప్రోత్సహిస్తూ..
అందరిలో ఒకరిగా..కనిగిరి నియోజకవర్గం
అభివృద్ధికి సహకరిస్తూ శాసన సభ్యులుగా
డా॥శ్రీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఏడాదిపాలన పూర్తిచేసుకొని
రెండవ వసంతంలో కొనసాగుతున్న
శుభ సందర్భంగా
ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు
ఉండేల పిచ్చిరెడ్డి
పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్
పిసిపల్లి మండలం
డి.సుబ్రమణ్యం
పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్
పిసిపల్లి మండలం
పరిమి ఈశ్వరయ్య
ఛైర్మన్
పిఎసిఎస్, పిసిపల్లి, ప్రకాశం జిల్లా

హృదయపూర్వక శుభాకాంక్షలు
అభివృద్ధిలో ఆదర్శనీయులు.. ప్రగతిసాధనలో అగ్రగణ్యులు...
ప్రజాసేవలో నిస్వార్థపరులు... మా ప్రియతమ నాయకులు...
కనిగిరి శాసనసభ్యులు.. డా॥శ్రీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఏడాదిపాలన పూర్తిచేసుకొని రెండవ వసంతంలో కొనసాగుతున్న
శుభ సందర్భంగా ఇవే మా హార్థిక శుభాకాంక్షలు
బాలు ఓబుల్ రెడ్డి,
కనిగిరి నియోజకవర్గ టిడిపి
సీనియర్ నాయకులు - కనిగిరి.
గంగవరపు నాగిరెడ్డి,
కనిగిరి నియోజకవర్గ టిడిపి
సీనియర్ నాయకులు - కనిగిరి.
కొండా కృష్ణారెడ్డి,
కనిగిరి మండల టిడిపి అధ్యక్షులు.
గంజిగుంట శ్రీనివాసులు,
కనిగిరి మండల
బీసీ సెల్ అధ్యక్షులు.
మాలపాటి ఓబుల్ రెడ్డి,
కనిగిరి మండల టిడిపి
యూనిట్ ఇంచార్జ్.
అమ్మి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,
ఎన్ గొల్లపల్లి రిజర్వాయర్ సాగునీటి
సంఘం అధ్యక్షులు, కనిగిరి మండలం.
అట్లా మల్లిఖార్జున రెడ్డి,
చీర్లదిన్నె గ్రామ టిడిపి అధ్యక్షులు,
కనిగిరి మండలం.
బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి,
ఏరు వారి పల్లి గ్రామ టిడిపి
జనరల్ సెక్రెటరీ, కనిగిరి మండలం.
బొల్లా నాగేశ్వరరావు,
కనిగిరి మండల టిడిపి
కార్య నిర్వాహక కార్యదర్శి.
నలదిమ్మి కొండారెడ్డి,
జమ్మలమడక పంచాయతీ టీడీపీ సీనియర్
నాయకులు, కనిగిరి మండలం.
కొంగలేటి
సూర్యనారాయణ రెడ్డి,
కనిగిరి టిడిపి యూనిట్ ఇంచార్జ్.
అట్లా అశోక్ రెడ్డి,
ఉస్తుంవారి పల్లి సాగునీటి సంఘం
అధ్యక్షులు, అడ్డ రోడ్డు, కనిగిరి మండలం.